PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....

శుభోదయ

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 156, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 27 - జూలై - 2026 , వెల రూ.5/-

- గుంతకల్లు – బళ్లారి మధ్య 3వ, 4వ రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం
- రాయలసీమ, ఉత్తర కర్ణాటక, గోవా రాష్ట్రాల మధ్య పెరగనున్న రవాణా అనుసంధానం
- తాను సచివాలయానికే పరిమితం కాకుండా సామాన్యుడిలా ప్రజల మధ్యలోనే ఉంటానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.
- కర్నూలు జిల్లాలోని ఆస్పరిలో సీఎం చంద్రబాబు పర్యటించి 'సంజీవని' ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- ఎన్డీయే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లను క్రమం తప్పకుండా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు.
- పేదరికాన్ని నిర్మూలించడంతో పాటు నాణ్యమైన విద్య, పౌష్టికాహారాన్ని అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### నేను సచివాలయానికే పరిమితం కాను..

# సామాన్యుడిలా ప్రజల్లో ఉంటా

**జంక్ ఫుడ్ తింటున్నాం.. అనారోగ్య సమస్యలు వస్తున్నాయి**

**గుంతకల్లు - బళ్లారి రైల్వే లైన్లకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్**

**లక్షలాది మందికి ప్రయోజనం కలుగుతుంది**



తాను సచివాలయానికే పరిమితం కాకుండా సామాన్యుడిలా ప్రజల మధ్యలోనే ఉంటానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కర్నూలు జిల్లాలోని ఆస్పరిలో సీఎం చంద్రబాబు పర్యటించి 'సంజీవని' ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మిగతా 2లో

# పతనం మొదలైంది... వినాశనం తప్పదు



- ఇకనైనా బాధ్యతగా పనిచేయాలని లేకపోతే ప్రజాగ్రహం తప్పదని బీజేపీ ప్రభుత్వానికి మాజీ మంత్రి రఘువీరారెడ్డి వార్నింగ్ ఇచ్చారు.
- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై ఆయన స్పందించారు.
- ధర్మేంద్ర రాజీనామా యువత విజయమని ప్రశంసించారు. ప్రజాస్వామ్య ఉద్యమాలకు కేంద్రం తలొగ్గిందని ఎద్దేవా చేశారు. మిగతా 2లో

### 'విద్యాశాఖ మంత్రిగా ఉండటం

# అంత ఈజీ కాదు'



- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవికి రాజీనామా చేసిన పరిణామంపై బీజేపీ ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సోషల్ మీడియా వేదికగా స్పందించారు.
- ఈ మేరకు ఆమె చేసిన ఒక సుదీర్ఘ ట్వీట్ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లోనూ. సామాజిక మాధ్యమాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవికి రాజీనామా చేసిన పరిణామంపై బీజేపీ ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షురాలు, మిగతా 2లో

### జిల్లా ప్రయోజనాల కోసం ఢిల్లీ నుంచి

# క్యాబినెట్ వరకు నిరంతర కృషి

**నెరడి బ్యారేజీకి రూ.641కోట్లు**

- వంశధారకు శాశ్వత జలభరోసా..
- అచ్చెన్న నాయకత్వానికి మరో మైలురాయి
- రూపకల్పన నుంచి పరిపాలన అనుమతుల వరకు ఇరిగేషన్ అధికారులతో అడుగడుగునా సమీక్షలు



ఉత్తరాంధ్ర సాగునీటి రంగ చరిత్రలోనే ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం. వంశధార పరివాహక ప్రాంత రైతాంగం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నెరడి బ్యారేజీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.641 కోట్లు మంజూరు చేయడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. మిగతా 2లో



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు నన్ను హీరోను చేయొద్దు

- నీట్ వివాదంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా
- వ్యక్తి పూజతోనే దేశం నాశనమైందని, తనను హీరో చేయొద్దని కోరిన అభిజీత్ దీప్కే
- ఇది తొలి వికెట్ మాత్రమే, విద్యా వ్యవస్థను మార్చే వరకు పోరాటం ఆగదన్న దీప్కే

నీట్ పరీక్షల లీకేజీ వివాదం చివరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు దారితీసింది. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ఆయన

### ప్రశ్నిస్తున్నారనే ప్రభుత్వం

# బీసీ నాయకులను వేధిస్తోంది

**బీసీల సంక్షేమంపై బహిరంగ చర్చకు సిద్ధం**

- డీఎస్సీ అక్రమాలకు ఎ మంత్రి నారా లోకేష్‌దే బాధ్యత
- తక్షణం మంత్రి పదవికి రాజీనామా చేయాలి
- బీసీలకు ఉప ముఖ్యమంత్రి పదవి ఎందుకివ్వలేదు?
- రాష్ట్రంలో బీసీల ప్రయోజనాలను ఈ ప్రభుత్వం ఎలా దెబ్బతీస్తోందో వివరించేందుకు మేం సమావేశం ఏర్పాటు చేస్తుంటే, టీడీపీ నేతలు వైఎస్సార్‌సీపీపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు.



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీల ప్రయోజనాలను పూర్తిగా దెబ్బతీస్తోందని, బీసీ సంక్షేమంపై కూటమి ప్రభుత్వం, మిగతా 2లో

## ధర్మేంద్ర తరహాలోనే లోకేశ్ రాజీనామా చేయాల్సిందే: జక్కంపూడి రాజా

నారా లోకేష్ కూడా రాజీనామా చేయాలి'

నీట్ పేపర్ లీక్ అంశానికి సంబంధించి సీజేపీ ఆందోళనలతో కేంద్ర విద్యాశాఖ పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని, ఆయన్ని అనుసరిస్తూ ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా రాజీనామా చేయాలని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా డిమాండ్ చేశారు. ఏపీ డీఎస్సీలో అక్రమాలు జరిగిన విషయం అందరికి తెలిసిన విషయమేనని, దానికి నారా లోకేష్ బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు.



తూర్పు గోదావరి జిల్లా: నీట్ పేపర్ లీక్ అంశానికి సంబంధించి సీజేపీ ఆందోళనలతో కేంద్ర విద్యాశాఖ పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని, ఆయన్ని అనుసరిస్తూ ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా రాజీనామా చేయాలని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా డిమాండ్ చేశారు. ఏపీ డీఎస్సీలో అక్రమాలు జరిగిన విషయం అందరికి తెలిసిన విషయమేనని, దానికి నారా లోకేష్ బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు. జాతీయ నేత ధర్మేంద్ర ప్రధాన్‌ను ఆదర్శంగా తీసుకుని నారా లోకేష్ కూడా రాజీనామా చేయాలన్నారు. కేంద్రంలో టీడీపీ భాగస్వామ్య పార్టీ మిగతా 2లో



## దేశాభివృద్ధికి కాంగ్రెస్, వామపక్షాల మోకాలడ్డు

- 'నీట్' నిర్వహణలో తలెత్తిన సమస్యను ప్రతిపక్ష పార్టీలు రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయని, ఢిల్లీలో ఆందోళన చేస్తున్న యువతను రెచ్చగొడుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆరోపించారు.
- విశాఖలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
- 'ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథాన ముందుకు వెళుతుంటే, స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్, వామపక్ష పార్టీలు మోకాలడ్డుతున్నాయి.

'నీట్' నిర్వహణలో తలెత్తిన సమస్యను ప్రతిపక్ష పార్టీలు రాజకీయ మిగతా 2లో

# కీవ్‌పై భీకర దాడి..10 మంది మృతి

- ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా భీకర క్షపణి దాడికి పాల్పడింది.
- ఘటనలో కనీసం 10 మంది చనిపోగా, మరో 100 మంది వరకు గాయపడ్డారు.



కీవ్: ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై శుక్రవారం రష్యా భీకర క్షిపణి దాడికి పాల్పడింది. ఘటనలో కనీసం 10 మంది చనిపోగా, మరో 100 మంది వరకు గాయపడ్డారు. మిగతా 2లో

- రాజీనామా లేఖను ప్రధానికి పంపించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సీజేపీ పట్టుబట్టిన సంగతి తెలిసిందే.
- సీజేపీ ఉద్యమంతో ధర్మేంద్ర ప్రధాన్ దిగొచ్చారు. ఆయన రాజీనామాతో సీజేపీ పోరాటం ఫలించింది.
- నీట్ పేపర్ లీక్ అంశం వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు.
- రాజీనామా లేఖను ప్రధానికి పంపించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సీజేపీ పట్టుబట్టిన సంగతి తెలిసిందే.
- సీజేపీ ఉద్యమంతో ధర్మేంద్ర ప్రధాన్ దిగొచ్చారు. ఆయన రాజీనామాతో సీజేపీ పోరాటం ఫలించింది.
- సీజేపీ విధించిన డెడ్‌లైన్‌లోపే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు.
- ధర్మేంద్ర ప్రధాన్ తన రాజీనామా లేఖలో కీలక వ్యాఖ్యలు చేశారు. '
- "భారత ప్రజాస్వామ్య శక్తిపై నాకు ఎప్పుడూ అచంచల విశ్వాసం ఉంది.
- దేశ యువత ఆశయాలు, కలలు, ఆకాంక్షల పట్ల నాకు అపార గౌరవం ఉంది.

### "భారత ప్రజాస్వామ్య శక్తిపై నాకు ఎప్పుడూ

# అచంచల విశ్వాసం ఉంది.

**కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా**

**రాజీనామా లేఖను ప్రధానికి పంపించారు.**

**20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం**



ఢిల్లీ: నీట్ పేపర్ లీక్ అంశం వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను ప్రధానికి పంపించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు సీజేపీ పట్టుబట్టిన సంగతి తెలిసిందే. సీజేపీ ఉద్యమంతో ధర్మేంద్ర ప్రధాన్ దిగొచ్చారు. ఆయన రాజీనామాతో సీజేపీ పోరాటం ఫలించింది. సీజేపీ విధించిన డెడ్‌లైన్‌లోపే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు.ధర్మేంద్ర ప్రధాన్ తన రాజీనామా లేఖలో కీలక వ్యాఖ్యలు చేశారు. 'యువశక్తే.. ఈ దేశ అసలైన శక్తి. యువత ఆకాంక్షలను మిగతా 2లో

# ఇరాన్‌కు ఆయుధాలు ఇస్తే నష్టం మీకే..

- ఇరాన్‌కు ఆయుధాలు అమ్మొద్దని ట్రంప్ హెచ్చరిక
- జిన్‌పింగ్, పుతిన్ హామీలను నమ్ముతున్నానని వ్యాఖ్య
- ఇరాన్‌కు ఆయుధాలు ఇవ్వబోమని ఇద్దరూ చెప్పారన్న ట్రంప్
- ఉక్రెయిన్‌కు నేరుగా ఆయుధాలు అమ్మడం లేదని ట్రంప్ స్పష్టీకరణ



ఇరాన్‌కు చైనా, రష్యా ఎలాంటి ఆయుధాలు విక్రయించకూడదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. అలా చేస్తే అది ఆ రెండు దేశాల ప్రయోజనాలకు మిగతా 2లో

## అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించిన సీపీఎం నాయకులు

**– హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంపై పూర్తిస్థాయి విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలి : సీపీఎం డిమాండ్**



**చింతూరు, నేటి శుభోదయ :::** పోలవరం జిల్లా, వి.ఆర్.పురం మండలం సోములగూడెం ఆశ్రమ బాలికల పాఠశాలలో మిగిలిపోయిన ఆహారం వడ్డించి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడటం అత్యంత విచారకరమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పల్లపు వెంకట్, సీసం సురేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చింతూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను ఆదివారం సీపీఎం బృందం పరామర్శించి, పరామర్శించిన అనంతరం పత్రికా ప్రకటన విడుదల చేశారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మధ్యాహ్నం వండి మిగిలిపోయిన పప్పునే తిరిగి సాయంత్రం వేళ కూడా విద్యార్థినులకు వడ్డించడం వల్ల సుమారు 40 మందికి పైగా విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురై వాంతులు, విరోచనాలతో విలవిలలాడారని విమర్శించారు. శుక్రవారం అర్ధరాత్రి నుంచే విద్యార్థినులు తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నప్పటికీ, హాస్టల్ నిర్వహకులు వారిని తక్షణమే ఆసుపత్రికి తరలించకుండా తీవ్ర నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. విద్యార్థులు అస్వస్థతతో ఇబ్బంది పడుతున్నా సరైన సమయంలో స్పందించకపోవడం దారుణమన్నారు. – **సమగ్ర విచారణకు డిమాండ్** ఈ ఘటనపై అధికారులు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, విచారణ జరిపి బాధ్యులైన హాస్టల్ యజమాన్యం మరియు సిబ్బందిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. – **నాణ్యమైన ఆహారం అందించాలి** గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన ఆహారం అందించడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పల్లపు వెంకట్, సీసం సురేష్ హెచ్చరించారు.

## కణుపూరులో 'కంబాల కానుక.. వనితల వేడుక'కు అపూర్వ స్పందన.

**– 1400 మంది మహిళలకు ఉచితంగా పట్టు చీరలు పంపిణీ చేసిన కంబాల శ్రీనివాసరావు.!**




**కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం, కణుపూరు గ్రామంలో శనివారం రాత్రి నిర్వహించిన 'కంబాల కానుక.. వనితల వేడుక..!!' పట్టు చీరలు పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానులు ఘన స్వాగతం పలికి, గజామాలతో సత్కరించారు. గ్రామంలోని ఆలయాలను దర్శించుకుని, పూజలు నిర్వహించి, గ్రామ దేవతలకు తొలి చీరలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి మహిళల నుంచి అపూర్వ స్పందన లభించింది. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంబాల శ్రీనివాసరావు 1400 మంది మహిళలకు ఉచితంగా పట్టుచీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళామూర్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మన దేశాన్ని విభజించి, పాలించాలనే ఉద్దేశంతో కొంతమంది స్వార్థపరులు అన్నదమ్ముళ్ల కలిసి ఉంటున్న మన మధ్య కుల,మతాల చిచ్చుపెట్టి విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను విదేశీయులు సైతం ఆచరిస్తున్నారని, మనం వాటిని విస్మరిస్తున్నామన్నారు. మన భారతదేశం విశ్వగురువు అన్నారు. మనమందరం కలిసికట్టుగా జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సీతానగరం మండలం పురుషోత్తపట్నంలో మండ రాంబాబు కుటుంబానికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పరామర్శ



**కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);** రాజానగరం నియోజకవర్గంల సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకులు మండ రాంబాబు తండ్రి గారు ఇటీవల మృతి చెందారు. ఈ వార్త తెలిసిన శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వారి నివాసానికి వెళ్లారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రాంబాబు గారిని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక జనసేన,టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ పోలవరం జిల్లా రంపచోడవరం విస్తృత స్థాయి సమావేశం జయప్రదం చేయండి



**చింతూరు, నేటి శుభోదయ :::** జులై 28న రంపచోడవరంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.న్. మాధవ్ పర్యటన, కార్యకర్తల సమావేశం విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం కూనవరం మండలంలో ముఖ్య నాయకుల సమావేశం మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్ అధ్యక్షతన మండల ఇన్చార్జ్ డి.వి.ఎస్ .రమణారెడ్డి, సీనియర్ నాయకులు నోముల రామారావు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నోముల రామారావు మాట్లాడుతూ రంపచోడవరం విస్తృతస్థాయి సమావేశానికి మండల అధ్యక్షులు మండల ,జిల్లా, రాష్ట్ర,పదాధికారులు మోర్చా అధ్యక్షులు, మోర్చాపదాధికారులు, బిఎల్ఏ 2 బూత్ లెవెల్ ఏజెంట్స్,పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు,జిల్లా సీనియర్ నాయకులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పత్రిక ముఖంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంనకు మహిళా మోర్చా అధ్యక్షురాలు సోయం సుధారాణి,బివిఎస్ నారాయణ,నోముల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి గేద శ్రీనివాసరావు,సోడే బుచ్చిరాజు,కిసాన్ మోర్చా అధ్యక్షులు అంగర నటరాజ్, పాయం వెంకన్న బాబు, మండల ప్రధాన కార్యదర్శి సాలాది రాఘవేంద్ర కుమార్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి ఉద్యమ విజయం!

**డీఎస్సీ అవకతవకలపై ఇదే విధంగా నారా లోకేష్ రాజీనామా చేయాలి!**

**అసువులు బారిన 21 మంది విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి రెండు కోట్లు ఇవ్వాలి! మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్**



**( నేటి శుభోదయ జులై : 26 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ )** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి ఉద్యమం సాధించిన విజయమని, భారత ప్రధానిని కదిలించిన యువత పోరాటానికి సలాం కొడుతున్నామని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. అసువులు బారిన భవిష్యత్తులో కాబోయే డాక్టర్లు నీట్ విద్యార్థుల 21 మందికి నివాళులర్పిస్తూ దక్షిణ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ శనివారం సాయంత్రం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నల్ల కండువాలు వేసుకుని దక్షిణ వైసిపి శ్రేణులతో వినూత్న బారీ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కుతో యావత్ దేశాన్ని కుదిపేసిన యువత పోరాటంలో అసువులు బారిన 21 మంది కి ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున కేంద్రం ప్రభుత్వం, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మరో కోటి రూపాయలు కలిపి రెండు కోట్ల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.యువత తలుచుకుంటే సాధించలేనిది ఏది ఉండదని నిరూపించారన్నారు. ప్రతి రాజకీయ నాయకుడు సిగ్గు తెచ్చుకునేలా ఉద్యమాన్ని కదిలించారన్నారు. నీట్ పేపర్ లీక్, పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులకు, యువతకు వాసుపల్లి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఐక్యంగా, పట్టుదలతో, ఒకే లక్ష్యంపై పోరాడితే ఎంతటి అధికారాన్నైనా జవాబుదారీగా నిలబెట్టవచ్చని ఈ పోరాటం మరోసారి నిరూపించింది. లిఇదే విధంగా ఆంధ్రప్రదేశ్లో డీఎస్సీ పై జరిగిన అవకతవకల్లో బాధ్యులుగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చంద్రబాబు లోకేష్.. కేవలం రెడ్ బుక్ రాజ్యాంగం మాత్రమే నడిపిస్తున్నారని దుయ్యబట్టారు. ఒకే దేశం--ఒకే పరీక్ష విధానాన్ని రద్దు చేయాలి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (న్ టీ ఏ )ని, నీట్ పరీక్షను రద్దు చేయాలనీ, జాతీయ విద్యా విధానం--2020ను ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రటరీ లింగం శ్రీను,ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్,మాజీ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేటర్లు, జిల్లా మున్సిపల్ విభాగం ప్రెసిడెంట్ కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్, బిపిన్ జైన్ , వార్డు అధ్యక్షులు నీలపు సర్వేశ్వరరెడ్డి, పీతల వాసు, దస్మాంతుల మాణిక్యాల రావు, దొడ్డి బాపు ఆనంద్, ముత్తబత్తుల రమేష్,ఆలుపున కనకరెడ్డి,మహమ్మద్ షకిల్, గురజారపు రవి, ముజీబ్ ఖాన్, కోడిగుడ్ల శ్రీధర్, మాజీ కార్పొరేటర్ పచ్చిపల్లి రాము, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయ్ డేవిడ్ రాజు,జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు,జిల్లా సెక్రటరీ అభిరెడ్డి అది విష్ణు,స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ లండ రమణ, స్టేట్ నాయాకులు దశమంతులు చిన్ని,కనకల ఈశ్వరరావు, సభిరా బేగం,పరవాడ ఈశ్వర్, బాడిదాబోయిన అప్పారావు, బోర విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, వేలంగిని రావు, జిల్లా అనుబంధ సంఘాలు ప్రెసిడెంట్లు వడ్డది దిలీప్, సకల బత్తుల ప్రసాద్, మహమ్మద్ షరీఫ్, జిల్లా అనుబంధ సంఘాల ఉపాధ్యక్షులు గుంటు ఆనంద్,దూడ అప్పారావు ,గరికిన వెంకటేష్,సౌత్ అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు వాసుపల్లి బంగారమ్మ,సువర్ణ రాజు, తాడి రవితేజ,బేవార మహేష్, దైవ కుమార్,మళ్ళా విజయ్,కందిపల్లి ఆదిలక్ష్మి, బాబ్జి, బొండాడ వెంకటరమణ,వి టీ.కృష్ణ,పిల్లా అప్పారావు, గరికిన చంద్ర శేఖర్,సూర్య నాయుడు, దైవ కుమార్,చింతపల్లి లీలా కృష్ణ,ఆకుల శ్యామ్,పిల్లా అప్పారావు జిల్లా అనుబంధ సంఘాలు, వార్డ్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, దక్షిణ వైసిపి సీనియర్ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దక్షిణ వైసిపి మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 39 వ వార్డులో అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం...

**– బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి రూ . 10,000 /- సాయం**



**( నేటి శుభోదయ జులై : 26 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ )** దక్షిణ నియోజకవర్గం 39వ వార్డులో అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన నిరుపేద కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తక్షణ ఆర్థిక సహాయం అందించారు. 39వ వార్డులో పాత సాలిపేటలో కిల్లాడి సురేఖ, కిల్లాడి సోమశేఖర్ కుటుంబం నివాసంలో రాత్రి అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఇంట్లోని సామాన్లు, బట్టలు, ముఖ్యమైన పత్రాలు అన్నీ పూర్తిగా కాలిపోయాయి. రోడ్డున పడ్డ కుటుంబాన్ని చూసి వైసిపి ఆ వార్డు అధ్యక్షుడు ముజీఫ్ ఖాన్ వెంటనే మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న వెంటనే బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పరిస్థితిని చూసి చలించిపోయారు. ప్రభుత్వం నుండి రావాల్సిన సహాయంతో పాటు తక్షణ అవసరాలకు ఉపయోగపడేందుకు రూ. ? 10,000/- నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కష్టసుఖాల్లో నేను ఎప్పుడూ అండగా ఉంటాను. ఇల్లు కోల్పోయిన కుటుంబానికి ప్రభుత్వం నుండి గృహ నిర్మాణ సహాయం, నిత్యావసర సరుకులు అందించేందుకు అధికారులతో మాట్లాడతాను" అని హామీ ఇచ్చారు.సమయానికి సహాయం అందడంతో బాధిత కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు."ఈ కష్ట సమయంలో మమ్మల్ని ఆదుకున్న గణేష్ కుమార్ ని మేము ఎప్పటికీ మర్చిపోలేము" అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సౌత్ మైనార్టీ ప్రెసిడెంట్ బాబ్జి,39వార్డు ఉపాధ్యక్షులు తిట్టి కృష్ణ,వెంకటి 39వార్డు జనరల్ సెక్రటరీ, 39వార్డు యువజన విభాగం అధ్యక్షులు మైలిపిల్లి ఆదినారాయణ, జి ధనరాజు జిల్లా బూత్ కమిటీ సెక్రటరీ, చేపల ప్రసాద్ 39వ వార్డు బీసీ అధ్యక్షులు, ఎం కాసుబాబు 39వ వార్డు స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్, కమల్ 39 వార్డు మైనార్టీ ప్రెసిడెంట్, డి అప్పలరాజు 39వార్డు ప్రచార కమిటీ ప్రెసిడెంట్, మాధురి 39వార్డు మహిళా ప్రెసిడెంట్, రమణ దక్షిణ నియోజకవర్గ కళింగ వైశ్యస్ ప్రెసిడెంట్, కే చంద్రరావు 39వార్డు ఆర్ టీ ఐ ప్రెసిడెంట్, పి చంద్రరావు 39వార్డు బూత్ కమిటీ ప్రెసిడెంట్, జోగా హరి 39వార్డు బూత్ ప్రెసిడెంట్, స్థానిక 39 వ వార్డు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫార్మాసిటీ నిర్వాసితుల సమస్యలపై ఏపీఐఐసీ అధికారులతో వాగ్వాదం

**– స్మశాన వాటిక స్థలం కేటాయించాలని డిమాండ్**



**( నేటి శుభోదయ జులై :26 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ )** ఫార్మాసిటీ స్మశాన వాటికలో అభివృద్ధి పనుల నేపథ్యంలో ఏపీఐఐసీ అధికారులకు, ఫార్మాసిటీ నిర్వాసితులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర మాట్లాడుతూ, ఫార్మాసిటీ నిర్వాసితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటివరకు నిర్వాసితులకు స్మశాన వాటిక కోసం స్థలం కేటాయించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు.ఈ విషయంపై స్పందించిన ఏపీఐఐసీ ఐలా కమిషనర్ కిషోర్ మాట్లాడుతూ, నిర్వాసితులకు జరిగిన అన్యాయం బాధాకరమని పేర్కొన్నారు. ఉన్నతాధికారులతో చర్చించి, నిర్వాసితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్, జనసేన అధ్యక్షులు గవర సోమశేఖర్, జనసేన నాయకులు దాసరి రమేష్ బాబు, మాజీ సర్పంచ్ సిమిటి అర్జున్, ఈనాడు శ్రీనివాసరావు, డాక్టర్ తాతాజీ, పెదపాటి శివరామకృష్ణ, దాసరి శ్రీనివాసరావు, దాసరి గణేష్, ఇల్లపు సత్యనారాయణ, గొల్లవిల్లి నూకరాజు, కరణం నీలకంఠరావు, కరణం శంకర్రావు, షేక్ తంబయ్య, పాలవలస ఈశ్వరరావు, ఎర్ని రాజు, చేబోలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చెయ్యాలి..!!



**– విజయనగరం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ఐపీఎస్**

**( నేటి శుభోదయ జులై : 26 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ )** ఆగస్టు 1న జిల్లాలో ప్రధాని పర్యటన నేపథ్యంలో ఎటువంటి భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని జూలై 26న అన్నారు.జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ఐపీఎస్ ఎయిర్ పోర్ట్ ఆవరణంలో అధికారులతో సమావేశమై, ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు చేపట్టాల్సిన విధులు, నిర్వహించాల్సిన బాధ్యతల గురించి దిశా నిర్దేశం చేశారు. ప్రధాని పర్యటనలో ఎటువంటి భద్రత పరమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. అధికారులకు అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణ, అంకితభావంతో నిర్వహించాలన్నారు. తదుపరి ఉత్తర్వులను ఇచ్చేంత వరకు అధికారులు, సిబ్బంది ఆయా బాధ్యతల నుండి నిష్క్రమించ వద్దన్నారు. బందోబస్తు విధులు నిర్వహించే స్థానం వద్దకే అవసరమైన అల్పాహారం, భోజనం చేరే విధంగా ప్రత్యేకంగా పోలీసు సిబ్బందికి విధులు కేటాయించాలన్నారు. ప్రధాని పర్యటనలో చేపట్టాల్సిన భద్రతపరమైన చర్యలు గురించి జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అధికారులతో చర్చించి, మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం ఇంచార్జ్ డీఎస్పీ ఎస్.రాఘవులు, బొబ్బిలి డిఎస్పీ ఆర్.గోవిందరావు, పలువురు సీఐలు పాల్గొన్నారు.

## కంటైనరులో పశువులు తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్..॥

**– విజయనగరం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ఐపీఎస్**



**( నేటి శుభోదయ జులై : 26 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ )** ఒడిస్సా రాష్ట్రం రాయఘడ నుండి కేరళకు ఒక కంటైనర్ వాహనంలో తరలిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి, కంటైనరు వాహనం, 42 పశువులను పెదమానాపురం పోలీసులు జూలై 25న సీజ్ చేసినట్లుగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు.జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ఐపిఎస్ మాట్లాడుతూ – పశువుల అక్రమ రవాణాకు పాల్పడినా, అక్రమంగా పశువులను కబేళాలకు తరలించినా, అనధికారంగా పశు మాంసాలను విక్రయించినా ఉపేక్షించేది లేదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, ఈ తరహా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. పెదమానాపురం పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో ఎస్ఐ కళాధర్ మరియు పోలీసు సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టి కంటైనరు వాహనంలో పశువులను తరలిస్తున్న వాహనాన్ని గుర్తించి, అందులో 42 పశువులను స్వాధీనం చేసుకున్నామన్నారు. వాహన డ్రైవరు తంగం శశికుమార్ ను అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నామని, పశువులను ఒడిస్సా రాష్ట్రం రాయఘడ నుండి కేరళ రాష్ట్రంకు






తరలిస్తున్నట్లుగా గుర్తించామన్నారు. ఈ కేసులో బాధ్యులైన వ్యక్తులుగా అయ్యప్ప, శంకర్, శేఖర్, భరత్ రాఘవ ఏనాని అనే నలుగురిని గుర్తించామని, వారిని త్వరలో అరెస్టు చేసి, కఠిన చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు.

## 20 ఏళ్ల కల రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు సహకారంతో..!!

**– ఫార్మాసిటీ కాలనీలో లేమర్తి రాములవారి మండపం నిర్మాణ పనులు ప్రారంభం**



**( నేటి శుభోదయ జులై :26 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ )** ఫార్మాసిటీ కాలనీలో గత 20 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న లేమర్తి రాములవారి మండపం నిర్మాణ కల రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు శ్రీ పల్లా శ్రీనివాసరావు సహకారంతో సాకారమైంది. రూ.48.6 లక్షల వ్యయంతో రాములవారి మండపం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర, మాజీ కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్, జనసేన అధ్యక్షులు గవర సోమశేఖర్ పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతోందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వాన్ని ఎప్పటికీ మరవకూడదని అన్నారు. రెండు దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న రాములవారి మండపం నిర్మాణ పనులు ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీ పల్లా శ్రీనివాసరావు గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి రమేష్ బాబు, డాక్టర్ తాతాజీ, లేమర్తి మాజీ సర్పంచ్ సిమిటి అర్జున్, ఈనాడు శ్రీనివాసరావు, పెదపాటి శివరామకృష్ణ, గొల్లవిల్లి నూకరాజు, ఇల్లపు సత్యనారాయణ, దాసరి శ్రీనివాసరావు, దాసరి గణేష్, కరణం నీలకంఠరావు, పాలవలస ఈశ్వరరావు, ఎర్ని రాజు, చేబోలు రమేష్, మహిళలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖలో ఘోర ప్రమాదం
## లారీ ఢీకొని మహిళ అక్కడికక్కడే దుర్మరణం!



**( నేటి శుభోదయ జులై : 26 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ )** మధురవాడ విశాఖపట్నం జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం ఒక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మధురవాడ కార్ షెడ్ జంక్షన్ సమీపంలో వేగంగా దూసుకొచ్చిన లారీ ఒక మహిళను ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.ప్రమాదం జరిగిన తీరు:స్థానికులు మరియు పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం ఎండాడ వైపు నుంచి మధురవాడ వైపు వస్తున్న ఒక భారీ లారీ, అమిత వేగంతో ప్రయాణిస్తూ కార్ షెడ్ జంక్షన్ వద్దకు రాగానే సదరు మహిళను బలంగా ఢీకొట్టింది లారీ వేగానికి ఆమె తీవ్రంగా గాయపడి, సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

**రంగంలోకి ట్రాఫిక్ పోలీసులు..**



ప్రమాద సమాచారం అందిన వెంటనే పి.ఎమ్.పాలెం ట్రాఫిక్ పోలీసులు వేగంగా స్పందించి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోవడం తో పోలీసులు తక్షణమే ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది:మృతి చెందిన మహిళ ఎవరు? ఆమె ఎక్కడి నుంచి వస్తున్నారు? అనే పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది పి.ఎమ్.పాలెం పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ వివరాల కోసం మరియు బాధితురాలి గుర్తింపు కోసం దర్యాప్తును ముమ్మరం చేశారు. పూర్తి వివరాలు తెలియవచ్చిన వెంటనే అప్‌డేట్ చేయబడతాయి.

## ఎమ్మెల్యే 'బత్తుల' ను శాలువలతో
## సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్న పొగాకు రైతులు

**– సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి పొగాకు రైతుల సమస్యలను తీసుకెళ్లినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన పొగాకు రైతులు...!**



**కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);** రాజానగరం నియోజకవర్గం లోని పొగాకు సాగు చేస్తున్న రైతులు ఆదివారం రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.. శనివారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్యే 'బత్తుల' కలిసి...... రాజానగరం నియోజకవర్గంలోని పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను, గిట్టుబాటు ధర, పొగాకు కొనుగోళ్లు వంటి కీలక విషయాలను సీఎం గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందించి, త్వరలో పొగాకు రైతులకు అన్ని విధాల న్యాయం చేసి, పూర్తిగా అండగా ఉంటామని హామీ ఇచ్చిన విషయం మీదట ఎమ్మెల్యే బత్తుల ను కలిసి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు..., అనంతరం ఎమ్మెల్యే 'బత్తుల' వారితో మాట్లాడుతూ....... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పొగాకు రైతులు ఎదుర్కొంటున్న అన్ని విషయాలను శ్రద్ధగా విని, కూలంకుషంగా అధికారులతో చర్చించి, త్వరలో పొగాకు రైతుల ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని, రైతులకు ముఖ్యంగా గిట్టుబాటు ధర కల్పించి పొగాకు కొనుగోళ్లు పెంచి న్యాయం చేస్తామని, కూటమి ప్రభుత్వం పొగాకు రైతులకు అన్ని విధాల అండగా ఉంటుందన్న విషయం, సీఎం. ఇచ్చిన హామీని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల రైతులకు క్లుప్తంగా వివరించారు .ఈ నేపథ్యంలో పొగాకు రైతులు ఎమ్మెల్యే బత్తుల కు ధన్యవాదాలు తెలుపుతూ, దుస్సలువాతో చిరు సత్కారం అందజేశారు, తమ అబిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పొగకు రైతులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు సూరిబాబు మృతి విచారకరం..

**– ఘన నివాళులర్పించిన గంట్ల – తాజాగా ఆర్థిక సహాయం అందజేత**



**( నేటి శుభోదయ జులై : 26 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ )** అక్కయ్యపాలెం.. సుదీర్ఘ కాలం పాటు పాత్రికేయుడిగా సేవలు అందించిన సూరిబాబు మృతి అత్యంత విచారకరమనీ జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి.. ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు. గంట్ల శ్రీనుబాబు అన్నారు.. ఇటీవలే కొద్ది రోజుల క్రితం ఆనారోగ్యానికి గురైన సూరిబాబు వైద్య చికిత్సలు అనంతరం తిరిగి కోలు కున్నారు...అప్పట్లో వైద్య ఖర్చుల నిమిత్తం గంట్ల శ్రీనుబాబు కొంతమేరకు ఆర్థిక సహాయం సూరిబాబుకు అందజేశారు.. దీంతో యధాతధంగా తన విధులు నిర్వహించారు..అయితే తాజాగా రెండు రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురైన సూరిబాబు ఆదివారం తెల్లవారుజామున స్థానిక ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో కన్నుమూశారు.. ఈ మేరకు దొండపర్తి లో ఉన్న ఆయన నివాసంలో సూరిబాబు పార్థివ దేహాన్ని ఉంచారు.. దీంతో సమాచారం తెలిసిన వెంటనే గంట్ల శ్రీనుబాబు ఆయన నివాసానికి చేరుకొని సూరిబాబు మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.. విజయ భాను లో సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించిన సూరిబాబు ప్రస్తుతం నేటి మనదేశంలో పాత్రికేయుడుగా కొనసాగుతున్నారు.. గంట్ల శ్రీను బాబు తో పాటు సీనియర్ పాత్రికేయులు విజయభాను దినపత్రిక బ్యూరో సనపల చినబాబు అక్కడే ఉండి అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు.. బంధువులు.. ఇతర పాత్రికేయులు సూరిబాబు మృతదేహానికి ఘనంగా నివాళు లర్పించారు..

## నేరాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు..!!



**( నేటి శుభోదయ జులై : 27 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ )** విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ డ్రా,శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (లా అండ్ ఆర్డర్) మేరీ ప్రశాంతి, ఐపీఎస్ పర్యవేక్షణలో, వెస్ట్ సబ్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ పి. ప్రదీప్తి మార్గదర్శకత్వంలో,ఆదివారం పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ. విభూషణరావు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా రౌడీ షీటర్లకు సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా, సన్మార్గంలో జీవించాలని సూచించారు. ప్రతి ఒక్కరి ప్రవర్తనపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని, ఏవైనా అసాంఘిక లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే, వారి ప్రవర్తన వారి కుటుంబాల గౌరవంతో పాటు సమాజంలో వారి గుర్తింపుపై కూడా ప్రభావం చూపుతుందని వివరించారు. కుటుంబ సభ్యులకు మంచి పేరు తీసుకురావాలంటే క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అవలంబిస్తూ, చట్టాలను గౌరవించి, సమాజానికి ఉపయోగపడే విధంగా జీవించాలని సూచించారు.ఉపాధి, ఉపయుక్తమైన పనులు, మంచి స్నేహ సంబంధాలు మరియు సానుకూల ఆలోచనలతో జీవనం కొనసాగించాలని, నేరాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. సమాజంలో శాంతి, భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు ఇటువంటి కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

# 'తల్లికి వందనం' నిధులు జమ కాలేదా
# ఇలా చేయండి, వెంటనే మీ ఖాతాల్లోకి..!!

( నేటి శుభోదయ జులై : 27 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) ఏపీ ప్రభుత్వం పథకాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తల్లికి వందనం పథకం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెండో విడత నిధులను ఈ నెల 22న విడుదల చేసారు.ఇప్పటికే జాబితాలను సచివాలయాల్లో అందుబాటులో ఉంచారు. అర్హత ఉండీ.. నిధులు జమ కాని వారికి ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. ప్రభుత్వ సూచనలు అమలు చేయటం ద్వారా నిధులు జమ కానున్నాయి.ఏపీ ప్రభుత్వం తల్లికి వందనం నిధులు ఇప్పటికే విడుదల చేసింది. ఈ నెల 22వ తేదీ నుంచి మూడు రోజుల్లో నిధులు పూర్తిగా అర్హుల ఖాతాల్లో జమ అయ్యే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నారు. అందులో భాగంగా ఈ ఏడాది 67.47 లక్షల మంది విద్యార్థులకు సంబంధించి 42.70 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10,120.78 కోట్లు జమ చేసారు. ఇప్పటికీ కొందరు అర్హులకు నిధులు జమ కాలేదనే సమాచారం అందుతోంది. దీంతో.. అధికారులు అర్హత ఉండీ నిధులు జమ కాని వారికి కీలక సూచనలు చేస్తున్నారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో అర్హుల జాబితాను అందుబాటులో ఉంచారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకూ చదివే విద్యార్థులందరికీ ఈ పథకం వర్తిస్తుంది. గత ఏడాది తల్లికి వందనం పథకం నిధులు అంది..ఈ ఏడాది అందని వారికి ఈ సూచనలు వర్తిస్తాయి. నిధులు అందని వారు ఇలా చేయండి అర్హత ఉండీ.. నిధులు అందని వారు నేటి నుంచి 10 రోజుల్లోగా గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు.




అర్హత ఉన్న వారందరూ నేటి నుంచి దరఖాస్తు చేసుకుంటే మరోసారి పరిశీలించి వారికి నగదును చెల్లించనున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా తమ అర్హతలను సూచిస్తూ దరఖాస్తు చేసుకోవాలి. వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా గ్రీవెన్స్ మాడ్యూల్లో రిక్వెస్ట్ పెట్టాలి. విద్యుత్ బిల్లులు సహా ఇతర కారణాలతో ప్రయోజనం పొందనివారు దరఖాస్తు చేయొచ్చు.

తప్పుడు హౌస్ హోల్డింగ్ మ్యాపింగ్ తో అర్హత ఉన్నా తల్లికి వందనం కోల్పోయిన చాలా మంది తల్లులున్నారు. వారు కూడా దరఖాస్తును చేసుకోవచ్చు. అన్నీ అర్హతలను పరిశీలించిన తర్వాత అర్హులైన వారందరికీ తల్లికి వందనం దరఖాస్తు చేసుకోవటం ద్వారా.. అధికారులు పరిశీలించి అర్హుల ఖాతాల్లో నిధులు జమ చేయనున్నారు.

## 30 వ తేదీన చలో న్యామద్దల

**ఏర్పాట్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**



అనంత పురం జూలై 26 నేటి శుభోదయ :ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న "చలో న్యామద్దల" నిరసన కార్యక్రమానికి సంబంధించి చేపట్టనున్న పాదయాత్ర మార్గం, సభా ప్రాంగణం స్థలాన్ని రాప్తాడు మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై నాయకులకు పలు సూచనలు చేస్తూ, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాయలసీమ నీటి హక్కుల పరిరక్షణకు తమ మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు...

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న
## మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



అనంత పురం జూలై 26 నేటి శుభోదయ :రాప్తాడు నియోజక వర్గం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో తొలి ఏకాదశి సందర్భంగా కనుమ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## గాజువాక వైఎస్సార్ సీపీలో నూతనోత్సాహం..!!

**– అశేష నాయుకులు నడుమ నేతలను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఇల్లపు రాము!**



**( నేటి శుభోదయ జులై : 27 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ )**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రటరీగా నూతనంగా నియమితులైన ప్రజా నాయకుడు ఇల్లపు రాము ఆదివారం 87వ వార్డు నుండి అధిక సంఖ్యలో కార్ల భారీ కాన్వాయ్‌తో, తన వెంటే అశేష జనసందోహాన్ని నడిపిస్తూ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపారు! పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులందరినీ కలుపుకుని స్వయంగా తరలివెళ్లి వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ?ఈ కార్యక్రమంలో భాగంగా, భారీ కార్ల కాన్వాయ్ మరియు జనసందోహంతో టి.ఎ.ఆర్ ఫంక్షన్ హాల్‌కు చేరుకొని, మాజీ ఎమ్మెల్యే శ్రీ తిప్పల నాగిరెడ్డి గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కార్యకర్తల పండుగ వాతావరణం మధ్య మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నేరుగా కలిసి కృతజ్ఞతలు వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఇల్లపు రాము మాట్లాడుతూ.. "ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలకు కొండంత అండగా ఉంటూ, అందరినీ ఆత్మీయంగా కలుపుకుంటూ ముందుకు సాగుతానని. వైఎస్సార్‌సీపీ బలోపేతానికి, గాజువాక ప్రాంత సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం అంకితభావంతో పనిచేస్తాను" అని ధీమా వ్యక్తం చేశారు. తనవెంట కొండంతగా నిలబడి తరలివచ్చిన ప్రతీ నాయకుడికి, కార్యకర్త సోదరునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అశేష జనసందోహంతో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు,గాలి ఆనంద్, పూడి ఆనంద్, చిత్రాడ రాజు, బడుగుల రాము, ఆడారి శ్రీను, అమూజాల వెంకట్రావు, పాపారావు, కణితి అప్పలరాజు, రాజగోపాల్, శ్రీరాములు, ఎస్. ఈశ్వరరావు, సన్యాసిరావు, గెడ్డల ఈశ్వరరావు, డబ్బాల సత్తిబాబు, శంకర్ రావు, నక్కల శంకర్ రావు, సూరిబాబు, మార్పు గోవింద్ లతో పాటు అధిక సంఖ్యలో కళింగ యూత్ సభ్యులు, పార్టీ నాయకులు, అశేష కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు!

## 'పరిరక్షణ నిల్వ' ప్రాంతంగా కొండకర్ల ఆవ..!!

**– చిత్తడి నేలల పరిరక్షణలో కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం**

**– ప్రజా ప్రయోజనాలు దెబ్బ తినకుండా చిత్తడి నేలల సంరక్షణ చర్యలు**



**( నేటి శుభోదయ జులై : 27 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ )** రాష్ట్రవ్యాప్తంగా చిత్తడి నేలల గుర్తింపు, పరిరక్షణ చర్యలను వేగవంతం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ-పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తడి నేలల సంరక్షణను బాధ్యతగా స్వీకరించి, వాటి పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. అనకాపల్లి జిల్లాలోని కొండకర్ల ఆవను 'పరిరక్షణ నిల్వ' (కన్జర్వేషన్ రిజర్వ్) ప్రాంతంగా గుర్తించే ప్రక్రియలో ముందడుగు వేసినట్టు పేర్కొన్నారు. జీవ వైవిధ్యానికి నిలయమైన కొండకర్ల ఆవను సమగ్రంగా సర్వే చేసి, అక్కడ ఎకో-టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972 ప్రకారం కొండకర్ల ఆవ చిత్తడి నేలను కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించేందుకు అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ ఓ సీ ) జారీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. అటవీశాఖ ప్రతిపాదనలకు జలవనరుల శాఖ కూడా ఆమోదం తెలిపింది. సాగునీరు, జలాశయ నిర్వహణ, హైడ్రాలిక్ వ్యవస్థలు మరియు ఇతర ప్రజాప్రయోజన కార్యక్రమాలకు ఎటువంటి భంగం కలగకుండా తగిన రక్షణ చర్యలతో ఈ అనుమతి మంజూరైంది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "శాస్త్రీయ అధ్యయనాలు మరియు క్షేత్రస్థాయి పరిశీలనల ఆధారంగా రాష్ట్రంలో 950 చిత్తడి నేలలను గుర్తించాం. వాటిని నోటిపై చేయాల్సిన అవసరం ఉంది. తొలి దశలో 16 చిత్తడి నేలల నోటిఫికేషన్ అనుమతుల ప్రక్రియ తుది దశలో ఉంది. చిత్తడి నేలలు అద్భుతమైన జీవ వైవిధ్యానికి నిలయాలని, వాటి పరిరక్షణ ద్వారా భూగర్భ జలాల పునరుద్ధరణ, వరదల నియంత్రణ, జల భద్రత, వాతావరణ మార్పుల ప్రభావాల తగ్గింపు సాధ్యమవుతుంది. అలాగే స్థానిక ప్రజల జీవనోపాధుల మెరుగుదలకు కూడా ఇవి దోహదపడతాయి. అందువల్ల చిత్తడి నేలల పరిరక్షణను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణిస్తోంది. అర్హత కలిగిన అన్ని చిత్తడి నేలలను నోటిఫై చేసే ప్రక్రియను సంబంధిత శాఖల సమన్వయంతో వేగవంతం చేయాలి. సంయుక్త సర్వేలు పూర్తి చేసి, చట్టపరమైన అనుమతులను నిర్దిష్ట కాలవ్యవధిలో పొందాలి. అదే సమయంలో ప్రజా ప్రయోజన కార్యకలాపాలకు ఎటువంటి అంతరాయం



కలగకుండా చర్యలు చేపట్టాలి.చిత్తడి నేలలపై జరుగుతున్న ఆక్రమణలు, విధ్వంసక చర్యల పట్ల కఠినంగా వ్యవహరించాలి. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో చిత్తడి నేలల పరిరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోంది. కొండకర్ల ఆవ అనేక రకాల వలస మరియు స్థానిక పక్షులకు ఆవాసంగా నిలుస్తోంది. జలవనరుల శాఖ సమన్వయంతో ఎకో-టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను అధ్యయనం చేసి, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాల"ని అటవీశాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## బాధ్యులపై చర్యలు తీసుకుంటాం : ఎమ్మెల్యే శిరీష దేవి



**చింతూరు, నేటి శుభోదయ :::** సోముల గూడెం ఆశ్రమ పాఠశాల సంఘటనలో బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషా దేవి పేర్కొన్నారు. విషతుల్యమైన ఆహారం తిని విద్యార్థినిలు అస్వస్థతకు లోనై చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 21 మంది విద్యార్థినిలను చింతూర ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏ ఆశ్రమ పాఠశాలలో నైనా ఎలాంటి సంఘటనకైనా పాలకులం మాపైన బాధ్యత ఉంటుందని ఇకపై ఇలాంటి సంఘటనలు జరక్కుండా చూస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సంఘటనపై ఎవరి మీద చర్యలు తీసుకుంటారని విలేకరులు ప్రశ్నించగా వార్డెన్ ను సస్పెండ్ చేశామని, హెడ్మాస్టర్ కు, షో కాజ్ నోటీసు జారీ చేశామని పేర్కొన్నారు. నిరంతరం ఏటీ డబ్ల్యుఓ, డిడిఓ పర్య వేక్షణలో ఆశ్రమ పాఠశాలను తనిఖీలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మెనూ ప్రకారం ఆహారం సరఫరా చేసేటట్లు చర్యలు చేపడతామన్నారు.

## చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎస్టి కమిషన్ ఛైర్మన్

**--- విద్యార్థినిలకు పరామర్శ**




**చింతూరు, నేటి శుభోదయ :::** చింతూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న సోమల గూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థులను రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ చోళ్ళ బొజ్జిరెడ్డి ఆదివారం సందర్శించారు. విద్యార్థులను పరామర్శించారు. డాక్టర్లు అందిస్తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్యులు తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నిల్వ ఉన్న ఆహారాలు పెట్టడం వల్లే విద్యార్థినులు అస్వస్థతకు లోనయ్యారని, ప్రస్తుతం కోలు కుంటున్నారని పేర్కొన్నారు. ప్రతి ఆశ్రమపాఠశాలలో మెనూ ప్రకారం వేడివేడి పదార్థాలు, ఆహారం, విద్యార్థులకు అందించాలని, అలా అందించని వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ సంఘటనతో సంబంధం ఉన్న వార్డెన్, హెడ్మాస్టర్ పై చర్యలు తీసుకుంటామని ఛైర్మన్ పేర్కొన్నారు.

## ఇకపై కష్టపడి నిజాయితీగా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించుకోవాలి

– సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ జీడి బాబు ఆధ్వర్యంలో – సస్పెక్ట్ షీట్ హోల్డర్లకు కౌన్సెలింగ్ నిర్వహించిన గాజువాక క్రైమ్ బ్రాంచ్ పోలీసులు



**( నేటి శుభోదయ జులై : 27 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్)** విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, డీసీపీ (క్రైమ్స్) లతా మాధురి పర్యవేక్షణలో, ఏసీపీ (క్రైమ్స్) వెంకట్రావు మార్గ దర్శకత్వంలో,ఆదివారం గాజువాక పోలీస్ స్టేషన్‌లో దువ్వాడ మరియు స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్‌ల పరిధికి చెందిన సస్పెక్ట్ షీట్ హోల్డర్లు, కేడీలు, బీసీలకు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సుమారు 80 మంది సస్పెక్ట్ షీట్ హోల్డర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసులు వారికి సమాజంలో గౌరవ ప్రదమైన జీవితం గడపాలని, ఇకపై ఎలాంటి ఆస్తి సంబంధిత నేరాలు (ప్రాపర్టీ అఫెన్సెస్ ) లేదా ఇతర నేర కార్యకలాపాల్లో పాల్గొనరాదని సూచించారు.తెలిసో తెలియకో గతంలో జరిగిన నేరాల్లో ప్రమేయం కారణంగా మీపై సస్పెక్ట్ షీట్లు తెరవబడినందున, దాని ప్రభావం మీ కుటుంబ సభ్యులపై కూడా పడుతోందని, సమాజంలో గౌరవం కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు. ఇకపై కష్టపడి నిజాయితీగా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించుకోవాలని, చట్టబద్ధమైన మార్గంలో జీవితం కొనసాగించాలని హితవు పలికారు. అదేవిధంగా, భవిష్యత్తులో ఎవరైనా మళ్లీ నేరాలకు పాల్పడినట్లయితే వారి మీద పీడీ చట్టం (పీ.డీ యాక్ట్ ), నగర బహిష్కరణ (రౌడీ /గూండ ఎక్స్టర్నమెంట్ ) వంటి కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని హెచ్చరించారు.మరోవైపు, ఎవరైనా పూర్తిగా నేరాలకు దూరంగా ఉండి మంచి ప్రవర్తనతో జీవనం సాగించినట్లయితే, వారి సస్పెక్ట్ షీట్లను మూసివేయడం (షీట్ క్లోసరే ) కోసం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు.ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా పోలీస్ స్టేషన్‌కు హాజరుకావాలని, రాత్రివేళల్లో పోలీసులు నిర్వహించే తనిఖీల సమయంలో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గాజువాక ఎస్ఐ శ్రీ హరికృష్ణ , ఎస్ఐ చినరాజులు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమం ద్వారా నేరస్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించి, నేర రహిత సమాజ నిర్మాణానికి పోలీసులు చేస్తున్న కృషిని అధికారులు వివరించారు.

## మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహణ

– సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న 3 వాహనాలను స్వాధీనం..



**( నేటి శుభోదయ జులై : 27 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ )** విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలో ఆదివారం కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా ఒక బెల్ట్ షాప్‌పై దాడి చేసి, 180 మి.లీ. సామర్థ్యం గల 13 క్వార్టర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో గోర్ల దేవి (డి /ఓ ఎన్. కనకరాజు), వయస్సు 35 సంవత్సరాలు, గ్యాస్ గోడౌన్, ఇందిరా కాలనీ, మల్కాపురంను నిందితురాలిగా గుర్తించి, ఆమెపై ఏపీ ఎక్సైజ్ చట్టం కింద మల్కాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అదేవిధంగా, సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న 3 వాహనాలను స్వాధీనం చేసుకుని, తదుపరి చర్యల నిమిత్తం మల్కాపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ప్రజలు చట్టాలను గౌరవిస్తూ అక్రమ మద్యం విక్రయాలకు పాల్పడకుండా ఉండాలని, అలాగే వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన అన్ని చట్టబద్ధ పత్రాలను వెంట ఉంచుకోవాలని మల్కాపురం పోలీసులు సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## గాజువాకలో వినాయక ఉత్సవాలకు శ్రీకారం..!!

– దివ్య కంకన అలంకార మహా గణపతిగా నామకరణం

– నమూనా గణపతి పోస్టర్ ఆవిష్కరణ




**( నేటి శుభోదయ జులై : 27 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ )** గాజువాక వినాయక చవితి ఉత్సవాల నిర్వహణలో పేరు గాంచిన ఎస్వీ ఎంటర్టైన్మెంట్స్ సంస్థ ఈసారి కోటి గాజులతో దివ్య కంకన అలంకార మహా గణపతి పేరుతో వేడుకలు నిర్వహించనుంది.ఈ మేరకు శ్రీనగర్ జింజర్ హోటల్ లో నమూనా గణపతి పోస్టర్ ఆవిష్కరణ వేడుక ఘనంగా నిర్వహించారు.సంస్థ అధినేత కొశిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యువనేత గంటా రవితేజ,మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య,బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు,వైసీపీ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గంటా రవితేజ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలకు గాజువాక ప్రాంతం పేరుగాంచింది అన్నారు.ఒకప్పుడు భారీ గణపతులను దర్శించుకునేందుకు ఖైరతాబాద్ వెళ్ళేవారని అటువంటిది ఎస్వీ ఎంటర్ టైన్మెంట్స్ సంస్థ గాజువాకలో ఉత్సవాలను నిర్వహించడంతో ఈ ప్రాంత ప్రజలకు ఇక్కడ పెద్ద వేడుకగా మారిందన్నారు.లాభాపేక్ష లేకుండా భక్తులకు ఉచిత దర్శనం కల్పిస్తుండడం అభినందనీయమని అన్నారు.కొశిరెడ్డి గణేష్ మాట్లాడుతూ శ్రీనగర్ సమీపం,డీ మార్ట్ పక్కనున్న విశాల ప్రాంగణంలో 21 రోజుల పాటు వేడుకలు జరుగుతాయని చెప్పారు.కార్యక్రమంలో కొశిరెడ్డి జ్యోతి,పృథ్వి,నాయకులు బాటా శ్రీనివాస్,గూటూరు శంకరరావు,పల్లా చినతల్లి,బొండా ఎల్లాజీ,భువనేశ్వరి ,బొత్స దిలీప్,బాబూరావు, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, కార్యదర్శి కృష్ణారెడ్డి,ఆర్ ఎస్ ఎస్ నాయకులు చౌదరి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న ఎ.పి అసెంబ్లీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, ప్రముఖ సినీ నటుడు



**విజయవాడ, జూలై 26 (నేటి శుభోదయ):**–శ్రీ కనకదుర్గమ్మవారి దర్శనానికి ఆదివారం ఎ.పి అసెంబ్లీ స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్ కుమార్, ఎ.పి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణంరాజు, సినీ నటుడు ఎం. మురళీ మోహన్ తదితరులు ఇంద్రకీలాద్రికి విచ్చేయగా, ఆలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ), ఈవో వికె శీనా నాయక్ వారిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు.అనంతరం వేదపండితుల వేదాశీర్వచనం అందజేసి, అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

## ఏపీఎస్ఆర్టీసీ బస్సులో ప్రయాణం

– గమ్యం ఎప్పటికో అరక్షిత ప్రయాణం




**చింతూరు, నేటి శుభోదయ :::** ఏపీఎస్ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమైనదని స్లొగన్స్ చెప్పడమే గాని రక్షణ లేకుండా పోతుంది. రిజర్వేషన్ చేయించుకొని బస్సులో ప్రయాణం చేస్తే గమ్యం ఎప్పుడో తెలియకుండా పోతుంది. వివరాల్లోకి వెళితే విజయవాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు పోలవరం జిల్లా కల్లేరు నుండి విజయవాడ(9341) (బస్సు నెంబర్ ఎ పి 40 జడ్ 0229) కల్లేరులో శనివారం సాయంత్రం 6 గంటలకు బయలుదేరింది. భద్రాచలం చేరుకున్న తర్వాత సుమారుగా 44 మంది ప్రయాణికుల ప్రయాణికులున్నారు. భద్రాచలం బస్టాండ్ నుండి 8.30 బయలుదేరి సారపాక చేరుకోగానే ముందు డ్రైవర్ వైపు టైరు పంచర్ అయింది. డ్రైవర్ చాకచక్యంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. సరైన టూల్స్ కిట్ ( జాకీ ం జాకీ రాడ్ ) పనిచేసేవి బస్సులో పెట్టకపోవడం వల్ల ఉన్నకిట్ పనిచేయలేదు. డ్రైవర్లు సుమారు గంటన్నర శ్రమపడ్డ ఫలితం లేకుండా పోయింది. ఆఖరిగా ఆర్టీసీ సిబ్బంది భద్రాచలం బస్సు డిపో కి టూల్స్ కిట్ తీసుకురావడం కోసం వెళ్లారు. ఎట్టకేలకు భద్రాచలం నుండి టూల్స్ తీసుకొచ్చి టైర్ ఎక్కించారు. బస్సు సారపాక నుండి రాత్రి 11 గంటలకు(2.30 నిమిషాలు ఆలస్యంగా విజయవాడ బయలుదేరింది. రిజర్వేషన్ చేయించుకున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ బస్సులోని ప్రయాణికులను, వేరే బస్సులో కూడా అడ్జస్ట్ చేయలేదు, ప్రయాణికులు సహనంతో ఆలస్యాన్ని భరించారు. అంతరాష్ట్ర సర్వీసులకు మంచి కండిషన్ బస్సులు, సరైన టూల్స్ కిట్ట్స్, ఉంటే ప్రయాణికులకు ఇబ్బందులు ఉండవు. ప్రయాణం కూడా స్వయంగా సాగుతుంది. ఆర్టీసీ ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి మంచి కండిషన్ బస్సులు వేయాలని కోరుతున్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు ప్రగడ కోటయ్య 110వ జయంతి



**పెనమలూరు, జులై 26,( అజయ్ నారగాని – నేటి శుభోదయ )** పోరంకి లోని పి. వి. ఎస్. ఆర్. స్కూల్ లో ప్రగడ కోటయ్య 110వ జయంతి సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా జరపాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం జరిగింది. ప్రగడ కోటయ్య నాలుగు సార్లు ఎమ్మెల్యే గా, ఒకసారి ఎమ్మెల్సీ గా, మరియు ఒకసారి ఎంపీ గా బాధ్యతలు చేపట్టారు. 26 జూలై 1915న జన్మించిన ఈయన, స్వాతంత్ర్య సమరయోధుడిగా అనేక కార్యక్రమాలు నిర్వహించి నాటి ప్రధాని పండిత్ నెహ్రూ కూడా కలిసారు. 26 నవంబర్ 1995న స్వర్గస్థులైన ఆయన జయంతిని పద్మశాలి కుల బాంధవులు, బీసీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం పంచమర్తి ప్రసాద్ రావు అధ్యక్షతన జరగగా, ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ పంచమర్తి అనురాధ , స్వర్గం పుల్లారావు , పెనమలూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర డైరెక్టర్లు పీత గోపీచంద్ , సొంటి శివరామ్ ప్రసాద్, షేక్ బాలాజీ, అనుమోలు ప్రభాకర్ రావు, ముట్టె రామచంద్ర రావు , మునగాల మూర్తి , కార్య నిర్వహణ అధ్యక్షులు మసనం శ్రీనివాసరావు, పద్మశాలి కుల బాంధవులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇంద్రకీలాద్రిపై ఆషాఢ సారే శోభ. భక్తులతో జన సముద్రంగా మారిన ఇంద్రకీలాద్రి క్షేత్రం



**విజయవాడ, జూలై 26 (నేటి శుభోదయ):**–తెలంగాణ బోనాలు, ఆషాఢ సారెలతో ఆదివారం ఇంద్రకీలాద్రి పై పండుగ వాతావరణం నెలకొంది.ఆషాఢ మాస ఉత్సవాల వేళ విజయవాడ ఇంద్రకీలాద్రి క్షేత్రం జనసముద్రంగా మారింది. ఆదివారం సెలవు, దానికి తోడు ఆషాఢ సారె సమర్పణలు, తెలంగాణ ప్రాంతం నుండి పెద్దయ ఎత్తున తరలివచ్చిన భక్తుల బోనాల సమర్పణలతో ఉదయం 6 గంటల నుంచే ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో నిండిపోయాయి. ఘాట్ రోడ్డు, శ్రీ కనకదుర్గ నగర్ మార్గాల ద్వారా కొండపైకి భక్తులు నిరంతరాయంగా తరలివచ్చారు. అంచనాలకు మించిన ఈ రద్దీని ఎదుర్కొనేందుకు ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ నేతృత్వంలో ఆలయ యంత్రాంగం, నగర పోలీసులు చర్యలు చేపట్టారు.? క్యూ లైన్లలో నిరీక్షించే సామాన్య భక్తులకు వీలైనంత వేగంగా దర్శనం కల్పించడమే లక్ష్యంగా ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ ఆదేశాలు జారీ చేశారు.? ఉదయం 7 గంటల నుండి అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా రద్దు చేశారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం వరకు అన్ని రకాల దర్శన టిక్కెట్లను రద్దు చేసి, అన్ని క్యూ లైన్లను ఉచిత దర్శన లైన్లుగా మార్చి వేసారు.ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అన్ని రకాల వీఐపీ దర్శనాలను నిలిపివేశారు.?తెలుగు రాష్ట్రాల నుండి విచ్చేసిన మహిళా భక్తులు తమ ఇంటి ఆడపడుచు శ్రీ కనకదుర్గమ్మ కు పసుపు, కుంకుమ, గాజులు, చీరలతో కూడిన సారెలను సమర్పించారు. సాయంత్రం 4 గంటల సమయానికే 82 సారె బృందాల ద్వారా 38,967 మంది మహిళలు అమ్మవారికి సారె ను సమర్పించారు.సాయంత్రం 4 గంటల సమయానికే సుమారు 78 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.ఎండ తీవ్రత వల్ల భక్తులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తుల వద్దకే సంచార నీటి డబ్బాల ద్వారా చల్లని తాగునీటిని అందజేసారు.ఈవో శీనా నాయక్ కొండపై పర్యటిస్తూ మహామండపం 6వ అంతస్తు, క్యూ లైన్ల నిర్వహణను పరిశీలించారు. ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), పాలకమండలి సభ్యులు క్యూ లైన్లలో భక్తులకు అందుతున్న ఉచిత ప్రసాదం, అన్నప్రసాద వితరణను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ జి. రామకృష్ణ, ఏసీపీ దుర్గారావు, వన్ టౌన్ సిఐ గుణ రామ్ ల నాయకత్వంలో వన్ టౌన్ పోలీసులు, అలాగే ఆలయ డీఈఓ కిషోర్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీమతి రమాదేవి, అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఏఈఓలు రమేష్ బాబు, చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా ఘన నివాళులు



**విజయవాడ, జూలై 26 (నేటి శుభోదయ):**–విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ నాయక్ ఆదివారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ నాయక్ మాట్లాడుతూ, ప్రగడ కోటయ్య సమాజ సేవకు, ప్రజా సంక్షేమానికి జీవితాంతం కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. నిరాడంబర జీవనశైలి, ప్రజల పట్ల అంకితభావం, సామాజిక న్యాయం కోసం ప్రగడ కోటయ్య చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. ప్రగడ కోటయ్య ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని, ప్రజా సేవే పరమావధిగా భావించి విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రగడ కోటయ్య సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలలో ముందుకు దూసుకు పోతున్న మానవత స్వచ్ఛంద సేవాసంస్థ విజయవాడ శాఖ



**విజయవాడ, జూలై 26 (నేటి శుభోదయ):**–మానవత స్వచ్ఛంద సేవా సంస్థ విజయవాడ శాఖ వారు గవర్నర్ పేటలోని ఎన్టీఆర్ జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ఆఫీస్ లో ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా కార్గిల్ వీర్ దివస్ సందర్భంగా మహాత్మ గాంధీ విగ్రహానికి అధ్యక్షులు నందిగం రఘునాథం పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మానవత కుటుంబ సభ్యులందరూ అమరులైన సైనికులందరికీ శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఈ నెలలో జరిగిన సేవా కార్యక్రమాల గురించి ప్రధాన కార్యదర్శి దావులూరి సాంబశివరావు నివేదిక ను సమర్పించారు. గౌరవ సభ్యులందరూ నూతన సభ్యత్వ నమోదుకు కలిసి రావాలని అధ్యక్షులు నందిగం రఘునాథం, ప్రధాన కార్యదర్శి దావులూరి సాంబశివ రావు లు కోరారు. తదుపరి వైఎస్ఆర్ కాలనీకి చెందిన మానీకోండ చార్లిన్ రాణి కు చదువు నిమిత్తం 3000/- అయోధ్యనగర్ కు చెందిన భవాని అనే మహిళకు వైద్య ఖర్చుల కొరకు 3000/- ఆర్థిక సహాయాన్ని అందజేసారు. ఈ సందర్భంగా చైర్మన్ పగిడిపల్లి రాము మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులతో పాటు, వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని, నిరు పేద విద్యార్థులకు ఫీజులకు, బుక్స్ కు, ల్యాప్ ట్యాప్ లకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని రాము అన్నారు.ఈ సమావేశంలో ట్రెజరర్ ముప్వా శైలజ, జాయింట్ సెక్రటరీ రంగు వెంకట దుర్గా ప్రసాదు, సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్, కోగంటి సుశీల, కడియాల శాంతి, కొల్లి శ్రీదేవి, ఎన్. వెంకటేశ్వరరావు, పి.మధుసూదనరావు, మేడిశెట్టి వెంకటేశ్వరరావు, మెడికల్ రాజు, న్యాయశాఖకు సంబంధించిన మండల న్యాయ సేవాధికార సంఘం ప్రతినిధులు, మానవత కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని పొందాలి.ఎమ్మెల్యే గద్దె



**విజయవాడ, జూలై 26 (నేటి శుభోదయ):**–ఉచిత వైద్య శిబిరాలను పేద, మధ్య తరగతి వారు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. సంవత్సరానికి ఒక సారి లేదా రెండు సంవత్సరాలకు ఒక సారి అయినా శరీరం మొత్తాన్ని వైద్యులతో పరీక్ష చేయించుకోవాలని ఆయన సూచించారు. ఆదివారం ఉదయం తూర్పు లోని 3వ డివిజన్ కరెన్సీనగర్ శ్రీ చైతన్య స్కూల్ ఆవరణలో ఆంధ్రా ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషికి అవసరమైన అన్ని రకాల వైద్య చికిత్సలను ఉచితంగా అందించడానికి ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఉచిత మెడికల్ క్యాంప్‌లు నిర్వహణ చాలా అవసరమైనదని అన్నారు. సంవత్సరానికి ఒక సారి శరీరం మొత్తాన్ని పరీక్ష చేయించుకోవాలన్నారు. కనీసం రెండు సంవత్సరాలకు ఒక సారి అయినా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా శరీరంలోని రోగాలను ప్రారంభ దశలోనే గురించి చికిత్స చేయించుకోవడం వల్ల సాధారణ జీవితాన్ని పొందవచ్చునని చెప్పారు. వైద్యులు ప్రత్యక్ష దైవమన్నారు. డాక్టర్ పద్మ,డాక్టర్ రమణమూర్తి, డాక్టర్ రామారావు ఇలాంటి మెడికల్ క్యాంప్‌లను ఎన్నో నిర్వహించారని ఎమ్మెల్యే గద్దె చెప్పారు. ఉచిత మెడికల్ క్యాంప్‌లను పేద,మధ్య తరగతి వారు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. డాక్టర్ రామారావు మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన ఏరియాలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అన్ని రకాల వైద్య సేవలలతో పాటుగా రక్త పరీక్షలు, ఈసీజీ సేవలను కూడా అందచేస్తున్నామని చెప్పారు. ఈ ప్రాంతం నుంచి వచ్చే రోగులకు తమ ఆసుపత్రిలో సేవలకు 20 శాతం డిస్కౌంట్ అందిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాతూరి సాంబశివరావు, గద్దె రమేష్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ,వంగల కృష్ణప్రసాద్, ముప్పాల భార్గవ్, సుంకర పవన్, గొల్లపల్లి నారాయణరావు, యలమంచిలి యలమందరావు, గుత్తికొండ కృష్ణమోహన్, డాక్టర్ పద్మ, డాక్టర్ రవికుమార్, డాక్టర్ యశ్వంత్, డాక్టర్ ముదాఇక్, రాజనాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## డియస్సిలో అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి....

వై యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కండెల్ల పెద్దిరాజు డిమాండ్



**కాకినాడ జిల్లా,జగ్గంపేట 26 జూలై నేటి శుభోదయ :** వై యస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పెన్షనర్స్ రిటైర్డ్ ఉద్యోగుల కార్యాదర్శి, మరియు మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కండెల్ల పెద్దిరాజు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా డిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు ఐక్యతగా పోరాడి నీట్ పరీక్ష పత్రం లీకేజి విషయంలో "కాక్రోచ్ జనతా పార్టీ " చీఫ్ అభిజిత్ దీపక్ ఆధ్వర్యంలో భారీ గా విద్యార్థులు మోహరించడం, కేంద్ర ప్రభుత్వాన్ని స్తంభింపచేసి బాధ్యుడైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తొలగించిన సంగతి తెలిసిందే. అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల భర్తీ చేసిన డియస్సి ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలలో అనేక అవకతవకలు జరిగాయని నిరుద్యోగులు అసహనానికి గురికావడం జరిగిందని, అలాగే వారి వాదనను బట్టి అనేక అపోహలు ఉన్నాయని వాటన్నిటిని ప్రజలకు, నిరుద్యోగులకు నివృతి చేసి తెలియచెప్పాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేసారు , ఏ విధమైన పారదర్శక విధానాలు లేకుండా నియామకాల్లో డొల్ల తనం కనబడుతుందని ఆయన ఎద్దేవా చేశారు, నిరుద్యోగులకు ఆశలు చూపి మొండి చెయ్యి చూపారని ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలలో ఏక పక్ష ధోరణిలో జరిగాయని, కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేసి ఆయన పారాధర్షకతను నిరూపించుకోవాలని వై యస్సార్ సి పి రాష్ట్ర నాయకుడు కండెల్ల పెద్దిరాజు డిమాండ్ చేసారు.ం

## శ్రీ కనకదుర్గమ్మ వారి సన్నిధిలో ఆషాఢ సారె శోభ



**విజయవాడ, జూలై 26 (నేటి శుభోదయ):**– ఆషాఢ సారెలతో వచ్చిన మహిళా భక్తులతో ఇంద్రకీలాద్రిపై పండుగ వాతావరణం నెలకొంది. ఆదివారం ఆషాఢ సారె ఉత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రాహ్మణ మహిళా కమిటీ శ్రీవాణి ఆధ్వర్యంలో విజయవాడ ఇంద్రకీలాద్రి క్షేత్రానికి విచ్చేసిన మహిళా భక్తులు తమ ఇంటి ఆడపడుచు శ్రీ కనకదుర్గమ్మ వారికి పసుపు, కుంకుమ, గాజులు, చీరలతో కూడిన ఆషాఢ మాసం సారెలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షురాలు బొమ్మదేవర రత్నకుమారి, కానూరి మాధవి, చిగురుపాటి లక్ష్మీ, స్వరూపా రాణి, మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బోరంపల్లి ఆంజనేయులు కురుబ సంఘాన్ని విచ్ఛిన్నం చేయొద్దు

**అన్ని పార్టీల సహకారంతోనే తనను రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు**

**కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె మల్లికార్జున**



**అనంత పురం బ్యూరో జూలై 26 నేటి శుభోదయ :**కురుబలు అందరూ ఐక్యతగా ఉండాలని చెప్పే బోరంపల్లి ఆంజనేయులు ఇప్పుడు కురుబ సంఘాన్ని విచ్ఛిన్నం చేసేలా ప్రవర్తిస్తున్నారని, రోజు పత్రికా ప్రకటన ఇస్తూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కే మల్లికార్జున విమర్శించారు. అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె మల్లికార్జున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొనస్వామి , కురువ సంఘం నాయకులు ఆవుల కృష్ణయ్య, కురుబ సంఘం నాయకులు నీళ్ల పాల రాజగోపాల్, సింగనమల నాగేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ కె మల్లికార్జున మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ఐదో తేదీన కర్నూల్లో అన్ని పార్టీలకు చెందిన కురుబలు తనను రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. టిడిపి తరపున మంత్రి సవిత ,బిజెపి కొనకొండ్ల రాజేష్, సిపిఐ జగదీష్, రాగే పరశురాము, కురుబ శివబాల, శశికళ అందరి సహకారంతో తనను రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. గతంలో బోరంపల్లి ఆంజనేయులు జిల్లా అధ్యక్షులుగా , రాష్ట్ర అధ్యక్షులుగా జాతీయ నాయకులుగా ఉన్నారని ఆయనలో ఎటువంటి మార్పు రాలేదని కుట్ర రాజకీయాలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. గతంలో ఆయన ఎమ్మెల్సీగా పోటీ చేస్తే 100 ఓట్లు రాలేదని విమర్శించారు. తనను వ్యక్తిగతంగా విమర్శించడం బోరంపల్లి ఆంజనేయులుకు తగదన్నారు. ప్రతి సభలో కురబలు ఐక్యతగా ఉండాలనే చెప్పే బోరంపల్లి ఆంజనేయులు ఇలాగా ఎందుకు ప్రవర్తిస్తున్నాడో అర్థం కాలేదన్నారు. గతంలో ఈయన కురువ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఉన్నప్పుడు తాను కళ్యాణ్ దుర్గం నియోజకవర్గ అధ్యక్షులుగా పనిచేశానని అప్పుడు కురువ సంఘం అభివృద్ధికి తాను ఎంతో కృషి చేశానని అన్నారు. తాను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నానని కమిషన్లు తీసుకుంటానని బోరంపల్లి ఆంజనేయులు విమర్శించడం తగదన్నారు. ప్రతి ఒక్కరూ వ్యాపారంలో లాభాలు రావాలని అనుకుంటారు ఆర్థికంగా తాను ఎదుగుతుంటే బోరపల్లి ఆంజనేయులు ఎందుకు మండిపడుతున్నాడో అర్థం కావడం లేదన్నారు. మంత్రి సవితమ్మ ఇటీవల తిరుపతి నగరంలో 30 లక్షల రూపాయలు ఖర్చు చేసి కనకదాస విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంత్రి సవితమ్మ ఇటీవల టెన్త్ లో ఇంటర్లో ఉత్తీర్ణులైన కురుబ విద్యార్థులకు 60 లక్షల రూపాయలతో ప్రతిభ పురస్కారాలు అందజేయడం జరిగిందన్నారు. కురుబ సంఘం అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్క రూ కృషి చేయాలన్నారు. ప్రస్తుతం గుత్తి రోడ్ లో ఉన్న కనకధాస కళ్యాణ మండపం లో రిపేరులో ఉందని వాటిని మరమ్మతు చేయడానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. బోరంపల్లి ఆంజనేయులు లేనిపోని ఆరోపణలు చేస్తూ కురుబలను మభ్య పెట్టడం తగదన్నారు. ఈ సమావేశంలో కురుబ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పేదల విద్యకు వెన్నెముక తల్లికి వందనం..!

**-ఒకే ఇంట్లో ఏడుగురి బిడ్డలకు నగదు జమ**

**-కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు**



**వెల్దుర్తి: ఆర్ సి ఇన్చార్జి జూలై 26 ;నేటి శుభోదయ :** బడులు తెరిచే సమయానికి తమ బిడ్డల విద్యకు తల్లికి వందనం పథకం వెన్నెముకగా నిలుస్తోందని మండల పరిధిలోని పాపిరెడ్డికుంట తండాకు చెందిన తల్లిదండ్రులు కాండ్లావత్ సామ్లా నాయక్,నాగేశ్వరి భాయి లు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. వారి ఏడుగురి పిల్లలకు కూటమి ప్రభుత్వం నగదు జమ చేసిందని చెప్పారు. గత ఏడాది ఆరుగురి కుమార్తెలకు తల్లికి వందనం పథకం ద్వారా నగదు జమకాగా.., ఈ ఏడాది తన కుమారుడికి కూడా ఈ పథకానికి ఎలిజిబుల్ అయ్యారని చెప్పారు. తన పెద్ద కుమార్తె రూపాబాబు విజయపురిసౌత్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండగా.., రెండు, మూడు సంతనమైనా కీర్తన బాయి, నవ్య బాయి లు కూడా అదే పాఠశాల నందు తొమ్మిది,ఏడు తరగతుల్లో విద్యనభ్యసిస్తున్నారని చెప్పారు. అలానే నాలుగొవ సంతనమైన ఆశా బాయి శిరిగిరిపాడులోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ నందు 6వ తరగతి, ఐదు,ఆరు సంతనం కమల పిల్లులైన హరిత బాయి, సరిత బాయి ఇరువురు 3వ తరగతి, ఏడొవ సంతనం అభిషేక్ నాయక్ 1వ తరగతి పాపిరెడ్డికుంట తండాలోని ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాల నందు విద్యనభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తానని ఆనాడు ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి తన ఏడుగురి పిల్లలకు తల్లికి వందనం నగదు తన భార్య ఖాతాలో జమ చేయడం పట్ల తమకు కూటమి ప్రభుత్వంపై మరింత నమ్మకాన్ని పెంచిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. పాఠశాలలు తెరిచే సమయానికి తన ఏడుగురి బిడ్డలకు తల్లికి వందనం పథకం ద్వారా నగదు జమ చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్గిల్ విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహించిన మండల న్యాయ సేవాధి కార సంస్థ




**విజయవాడ, జూలై 26 (నేటి శుభోదయ):-** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా గవర్నర్ పేటలో ఆదివారం మండల న్యాయ సేవాధి కార సంస్థ ప్యానల్ లాయర్ పగిడిపల్లి రాము అధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత నందిగం రఘు నాథం మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ భారత దేశం సరిహద్దుల్లో తమ ప్రాణాలను పణంగా పెట్టి, దేశ ప్రజలకు రక్షణగా నిలుస్తున్న మన సైనికుల పోరాటం వెలకట్టలేనిదని, కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దేశం కోసం పోరాడి, అమరులైన వీర సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పిస్తున్నామని,భారత సైనికుల శౌర్యానికి, త్యాగానికి నా వందనం అని రాము అన్నారు. ఈ కార్యక్రమంలో నందిగాం రఘు నాథం, దావులూరి సాంబశివరావు, మువ్వా శైలజ, రంగు వెంకట దుర్గా ప్రసాదు, మండల న్యాయసేవాధి కార సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు




**అనంత పురం జూలై 26 నేటి శుభోదయ :**ఈరోజు విజన్ ప్లస్ కంటి ఆస్పత్రి కదిరి లో కీర్తిశేషులు మీనాక్షమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత కంటి ఆపరేషన్లకువిశేష స్పందన లభించడం జరిగింది .నిరుపేద కుటుంబాలకు చెందిన 26 మందికి కంటి ఆపరేషన్లలు , మందులు కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమాన్ని శ్రీ కొప్పల రవికాంత్ రమణ (రవికాంత్ క్యాటరింగ్) ఇంతవరకు, కొప్పళ మీనాక్షమ్మ ఫౌండేషన్ ద్వారా 3500 పైచిలుకు మన ఉమ్మడి అనంతపురం జిల్లాలో బీద ప్రజలకు సేవ చేసేదానిలోనే మనిషికి ప్రశాంతత లభిస్తుందని రమణ రోగులనుద్దేశించి సందేశం ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేస్తామని తెలిపారు. కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్ పవనేశ్వర్ రెడ్డి హాస్పిటల్ ఎండీ శాలి దాదా గాంధి పాల్గొనడం జరిగింది.

# దుర్గాలమ్మ జాతర కు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ రూ. లక్ష(1,00,000) విరాళం..!!

**- ప్రతి ఏడాది అమ్మవారి జాతరకు విరాళాలు**

**- వాసుపల్లి గణేష్ కుమార్ దాతృత్వంపై ఆలయ కమిటీ సభ్యులు హర్షం**



**( నేటి శుభోదయ జులై : 27 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ )** పేద ప్రజల సాయం అయినా, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహాయమైన విశాఖలో ముందుగా గుర్తొచ్చే ఒకే ఒక్క నాయకుడు పేరు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్. ఆయన నిరంతరం అందించే సేవా కార్యక్రమంలో భాగంగా మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.నగరంలో 104 ఏరియాలో శ్రీ దుర్గాలమ్మవారి జాతరకు లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు.104 కార్యాలయంలో ఆదివారం కమిటీ సభ్యులకు సొంత నిధులతో నగదును అందజేశారు. ప్రతి ఏడాది ఈ ఉత్సవాలకు వాసుపల్లి గణేష్ కుమార్ ధన సహాయం అందజేస్తుంటారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలన్నారు. సేవలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో, మదర్ తెరిసా లాంటి మహాత్ముల ఆదర్శంగా తీసుకొని తన నిరంతర సేవలు కొనసాగిస్తున్నానని చెప్పారు. అలాగే దక్షిణ నియోజకవర్గ పేదలకు ఏ కష్టం వచ్చినా తాను ఎప్పుడు అండగా నిలబడుతూ ఉంటానని వెల్లడించారు. అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా విజయవంతంగా జరగాలని వాసుపల్లి గణేష్ కుమార్ ఆకాంక్షించారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి కి ఆయురారోగ్యాలు ప్రసాదించాలనీ అమ్మవారి ఆశీస్సులతో మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ అందిస్తున్న సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

**- గిరిప్రదక్షిణ విజయవంతం కావాలి..**

ఈనెల 28 , 29న నిర్వహించే గిరిప్రదక్షిణకు సుమారు ఆరు లక్షల మంది భక్తులు తరలి వచ్చే అవకాశం ఉందని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు.పెద్ద సంఖ్యలో వస్తున్న భక్తులకు ఎటువంటి సమస్యలు తెలుచకుండా దేవస్థానం అధికారులు ఇటు అధికార యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. గత ఏడాది నిర్వహించిన గిరిప్రదక్షిణలో కొన్ని లోటుపాట్లు జరిగాయనే ప్రచారం జరిగిందని అన్నారు.ట్రాఫిక్ సమస్యలతో పాటు ఆ భక్తులు కూడా ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు.ఊహించిన దానికంటే ఎక్కువ మంది రావడంతో ఈ సమస్య తలెత్తిందన్నారు.

అధికారులు ముందుగా అప్రమత్తమై తగు చర్యలు తీసుకుంటే ఎటువంటి సమస్యలు రావని అన్నారు.ఈ యాడాది ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గిరి ప్రదక్షిణకు చాలా ప్రాధాన్యత ఉందన్నారు.మన రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఈ దృష్ట్యా పోలీసు శాఖ ట్రాఫిక్, ఆంక్షలు మళ్లింపులు చేయడం జరిగిందన్నారు.అయితే ప్రణాళిక బద్ధంగా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలన్నారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు.భక్తులు మాత్రమే కాకుండా సామాన్య ప్రజలు కూడా ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు.

# పోలోసాఫ్ట్ టెక్నాలజీస్ ఆన్ -క్యాంపస్ నియామకాల్లో పీవీకేకే ఐటీ విద్యార్థుల ప్రతిభ



**అనంత పురం జూలై 26 నేటి శుభోదయ :**అనంతపురంలోని పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ప్రముఖ సంస్థ పోలోసాఫ్ట్ టెక్నాలజీస్ లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్-క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్లో కళాశాలకు చెందిన 2026 బీటెక్ పాస్అవుట్ విద్యార్థులలో 27 మంది ఉద్యోగాలకు ఎంపికై మరోసారి కళాశాల ప్లేస్మెంట్ ప్రతిభను చాటిచెప్పారు.టెలికాం జీఐఎస్ డొమైన్ల కోసం నిర్వహించిన ఈ నియామకాల్లో ఎంపికైన విద్యార్థులు జీఐఎస్ ఇంజనీర్లి, టెలికాం ఇంజనీర్లి హోదాల్లో హైదరాబాద్ విధులు నిర్వహించనున్నారు.నియామక ప్రక్రియలో భాగంగా అభ్యర్థుల ఆటోక్యాడ్, జీఐఎస్ టూల్స్ , ఎంఎస్ ఎక్సెల్, డాక్యుమెంటేషన్లి అంశాలపై ప్రాథమిక అవగాహనను పరీక్షించారు. అనంతరం అప్లికేషన్ స్క్రీనింగ్లివ్యక్తిగత ఇంటర్వ్యూలునిర్వహించి ప్రతిభ ఆధారంగా 27 మంది విద్యార్థులను తుది ఎంపికచేశారు.ఎంపికైన విద్యార్థులకు వార్షికంగా రూ.3 లక్షల (3 లక్షల) వేతన ప్యాకేజీ అందించనున్నట్లు సంస్థ సీనియర్ హెచ్ఆర్ మేనేజర్ రాజేష్ కుమార్ పి.లి తెలిపారుఈ సందర్భంగా పీవీకేకే ఐటీ చైర్మన్ డా. కిషోర్ పల్లెలి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు ప్లేస్మెంట్ డీన్ డా. భాను కిరణ్లి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వహీదా ఎంపికైన విద్యార్థులను అభినందించారు.విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అందిస్తున్న ఇండస్ట్రీ ఓరియెంటెడ్ ట్రైనింగ్, టెక్నికల్ స్కిల్ డెవలప్మెంట్లి, మాక్ ఇంటర్వ్యూలులి,కమ్యూనికేషన్ స్కిల్స్ శిక్షణలి ఫలితంగానే వరుసగా ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారని వారు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ సంస్థలను కళాశాలకు ఆహ్వానించి విద్యార్థులకు అత్యుత్తమ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలి నిరంతరం కృషి చేస్తోందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

# కాపులకు ఈడబ్ల్యూఎస్ 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే !

**– ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్ డిమాండ్**



**రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);** రాజమహేంద్రవరం రూరల్ కడియంలో ఆదివారం జరిగిన ముద్రగడ సంస్మరణ సభలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కడియం ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్ కీలక వ్యాఖ్యలు చేశారు.1994 లో కోట్ల విజయభాస్కర రెడ్డి హయాంలో ముద్రగడ పద్మనాభం పోరాటం చేసి సాధించిన జీవో నెంబర్ 30 తో పాటు 2019లో తెలుగుదేశం ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ఈడబ్ల్యూఎస్ ఐదు శాతం అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం ఒత్తిడి తెస్తామని వెలుగుబంటి ప్రసాద్ బహిరంగంగా ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం వెనకబడిన అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ సౌకర్యం ప్రకటించగా 2019లో చంద్రబాబు నాయుడు నేరుగా కాపులకు ఐదు శాతం కోటా అమలు చేశారన్నారు. తదుపరి అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి ఈడబ్ల్యూఎస్ ఐదు శాతం రిజర్వేషన్లు అమలు సాధ్యం కాదని ఆ కోటాను అమలు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న గత ప్రభుత్వం కూడా ఆవిధానమే కొనసాగిస్తుందని, తాము అధికార పక్షంలో ఉన్నప్పటికీ కాపు విద్యార్థుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు జరిపేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని ప్రసాద్ తెలిపారు.దీంతో సభ ప్రాంగణమంతా ఒకసారిగా దద్దరిల్లింది.అనంతరం మాట్లాడిన కాపు నేతలంతా తామంతా ప్రసాద్ తో ఏకీభవిస్తున్నామని, కూటమిలో కొనసాగుతున్న కాపు నేతలంతా కాపు హక్కుల కోసం కృషి చేయాలని ముక్తకంఠంతో కోరారు.

# భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న బొడ్డు వెంకటరమణ చౌదరి..!

**– సభను విజయవంతం చేయడం కోసం పార్టీ అధిష్ఠానం పరిశీలకులుగా 'బొడ్డు' నియామకం..!**



**కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);** ఆగస్టు 1న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న నేపథ్యంలో, కార్యక్రమ విజయవంతానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు.ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా భోగాపురంలో చేపడుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించడం, సభను విజయవంతం చేయడం కోసం పార్టీ అధిష్ఠానం బొడ్డు వెంకటరమణ చౌదరిని పరిశీలకులుగా నియమించింది.ఈ సందర్భంగా సమావేశంలో సభ నిర్వహణ, కార్యకర్తల సమన్వయం, ప్రజల భాగస్వామ్యం, రవాణా, భద్రత, ఇతర ఏర్పాట్లపై సంబంధిత నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి సమగ్రంగా చర్చించి పలు సూచనలు చేశారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనను చారిత్రాత్మక విజయంగా నిలిపేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలనిబొడ్డు వెంకటరమణ చౌదరి పిలుపునిచ్చారు.

# నేటి నుంచి ఇంద్రకీలాద్రిపై శాకంబరీ మహోత్సవాల కోలాహలం. మూడు రోజుల పాటు వైభవంగా వేడుకలు



**విజయవాడ, జూలై 26 (నేటి శుభోదయ):-** ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ వారి సన్నిధిలో ప్రతి ఏటా అత్యంత వైభవంగా నిర్వహించే "శాకంబరీ ఉత్సవాలు" నేటి నుంచి మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు దేవస్థాన యంత్రాంగం అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. ఈ సందర్భంగా ఆలయ ఈవో వి.కె. శీనా నాయక్ ఉత్సవాల వివరాలను వెల్లడించారు.?ప్రకృతి స్వరూపిణి అయిన శ్రీ అమ్మవారికి ప్రకృతిలో లభించే వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు , పండ్లతో అలంకరించడమే శాకంబరీ ఉత్సవం.భూలోకంలో సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు, రైతాంగం సుఖసంతోషాలతో జీవించాలని కాంక్షిస్తూ ఈ ఉత్సవాలను నిర్వహిస్తారని తెలిపారు.?ఈ ఉత్సవాలు 2007వ సంవత్సరంలో అప్పటి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.ఎస్. చంద్రశేఖర్ ఆజాద్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. అప్పట్లో దేవస్థాన అర్చక బృందం వరంగల్ భద్రకాళీ ఆలయంలో జరిగే క్రతువులు, శాస్త్ర ప్రమాణాలను పరిశీలించిన అనంతరం ఇంద్రకీలాద్రిపై ఈ సంప్రదాయాన్ని ప్రారంభించిచారు. నాటి నుండి నేటి వరకు 19 సంవత్సరాలుగా శ్రీ దుర్గమ్మ సన్నిధిలో ఈ శాకంబరీదేవి పూజలు నిరంతరాయంగా, వైభవంగా సాగుతున్నాయియని తెలిపారు.?ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు లేక మార్కెట్లో కూరగాయల లభ్యత తక్కువగా ఉన్నప్పటికీ, దేవస్థాన సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వివిధ ప్రాంతాలకు వెళ్లి రైతులు, వ్యాపారుల నుండి విరాళాలు సేకరించారు. ఆదివారం సాయంత్రం నాటికే సుమారు 32 టన్నుల కూరగాయలు, ఆకుకూరలు ఇంద్రకీలాద్రికి చేరుకున్నాయి. నికి తోడు విజయవాడ కేదారేశ్వర పేట హోల్సేల్ పండ్ల మార్కెట్ నుండి రాత్రికి మరో 4 టన్నుల పండ్లు విరాళంగా రానున్నాయన్నారు.రైతులు ఎంతో శ్రమతో అందించిన కూరగాయలు, పండ్లు ఆలయం వెలుపల అలంకరణల వల్ల వృథా కాకుండా దేవస్థానం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇప్పటికే శాస్త్రోక్తంగా కాయగూరల దండలను సిద్ధం చేశామని, ప్రాంగణమంతా అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామని ఈవో వివరించారు.?ఈ మహోత్సవాలు జరిగే ఈ మూడు రోజులలోనూ అమ్మవారి దర్శన సమయాలు సాధారణ రోజుల్లో మాదిరిగానే యథావిధిగా కొనసాగుతాయని, దర్శన సమయాలలో ఎటువంటి మార్పులు ఉండవని ఈవో శీనా నాయక్ స్పష్టం చేశారు.దేవస్థానం ధర్మకర్తలమండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ), సభ్యులు, దేవస్థానం సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతున్నామని,ఈ పవిత్ర ఉత్సవాలలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాల్సిందిగా ఈవో కోరారు.

# విశాఖ 'బుల్లెట్' మాటలకే పరిమితమా..

**లాస్ట్ మైల్ నరకం ఎప్పుడు ముగుస్తుంది..**



**( నేటి శుభోదయ జులై : 27 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ )** విశాఖలో బుల్లెట్ రైలు గురించి రాజకీయ ప్రకటనలు వినిపిస్తున్నా... క్షేత్రస్థాయిలో ప్రతిరోజూ రైలులో ప్రయాణించే వేలాది మంది ఎదుర్కొంటున్న "లాస్ట్ మైల్" సమస్య మాత్రం ఇప్పటికీ అలాగే కొనసాగుతోంది. వందల కిలోమీటర్లు వేగంగా వచ్చిన రైళ్లు... విశాఖ నగరంలోకి ప్రవేశించే చివరి కొన్ని కిలోమీటర్లలోనే గంటల తరబడి నిలిచిపోతుండటంపై ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల "విశాఖ బుల్లెట్" అంటూ త్వరలోనే కీలక ప్రకటన ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ వ్యాఖ్యానించారు. స్థానిక ఎంపీ శ్రీభరత్ కూడా పలుమార్లు విశాఖ అభివృద్ధి, రైల్వే ప్రాజెక్టులపై ప్రకటనలు చేశారు. అయితే ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఈ ఔటర్ ఆలస్యాల సమస్యకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు వస్తుందనే ప్రశ్న మాత్రం ప్రజల్లో బలంగా వినిపిస్తోంది.హైదరాబాద్, విజయవాడ వైపు నుంచి వచ్చే ఎక్స్ప్రెస్ రైళ్లు దువ్వాడ వరకు వేగంగా చేరుతున్నప్పటికీ, అక్కడి నుంచి విశాఖపట్నం ప్రధాన రైల్వే స్టేషన్కు చేరుకోవడానికి గంటకు పైగా సమయం పడుతోందని ప్రయాణికులు చెబుతున్నారు. అదే విధంగా శ్రీకాకుళం, విజయనగరం, పలాస, బరంపూర్, ఒడిశా వైపు నుంచి వచ్చే రైళు కొత్తవలస దాటిన తర్వాత విశాఖ స్టేషన్ చేరేందుకు ఒకటి నుంచి రెండు గంటల వరకు ఆలస్యమవుతున్నాయని వాపోతున్నారు.గుణుపూర్, కొరాపుట్, అరకు ఎక్స్ప్రెస్తో పాటు గుంటూరు ప్యాసింజర్ వంటి రైళ్లలో వచ్చే ప్రయాణికుల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉందని చెబుతున్నారు. ఈ రైళ్లు గోపాలపట్నం వరకు సకాలంలో వచ్చినా... అక్కడి నుంచి విశాఖ ప్రధాన స్టేషన్లోకి ప్రవేశించేందుకు ఒక్కోసారి గంటలు తరబడి ఔటర్లోనే వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైల్వే రంగంపై అవగాహన ఉన్నవారి అభిప్రాయం ప్రకారం... విశాఖపట్నం ప్రధాన రైల్వే స్టేషన్ టెర్మినల్ స్టేషన్ కావడం, రైళ్ల రివర్సల్ ప్రక్రియ, పరిమిత ట్రాక్లు, ప్లాట్ఫారమ్ల లభ్యత వంటి అంశాలు ఈ ట్రాఫిక్ బాటిల్నెక్కు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి.ఇదిలా ఉండగా, విశాఖ కేంద్రంగా ప్రకటించిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్కు సంబంధించిన మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతం కావాలని, దువ్వాడ, కొత్తవలస, గోపాలపట్నం వంటి ప్రాంతాలను శాటిలైట్ టెర్మినల్స్గా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే విశాఖ ఔటర్లో తరచూ జరుగుతున్న రైళ్ల ఆలస్యాలపై రైల్వే అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.బుల్లెట్ రైలు వంటి భవిష్యత్ ప్రాజెక్టులు ఎంత ముఖ్యమో... ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఈ "లాస్ట్ మైల్" సమస్యకు పరిష్కారం చూపడం కూడా అంతే ముఖ్యమని విశాఖ వాసులు చెబుతున్నారు.

## "జర్నలిస్టు ఆత్మహత్య కేసులో నిందితుడి అరెస్టు"



తాడేపల్లిగూడెం జూలై 26 (అవినాష్ మారంపూడి నేటి-శుభోదయ)::: జిల్లాలో సంచలనం కలిగించిన జర్నలిస్టు ఉర్ల బాలకృష్ణ వర్ధన్ ఆత్మహత్య కేసులో నిందితుడు దేవా శివ ను ఆదివారం అరెస్టు చేశామని డి.ఎస్.పి. యు. రవిచంద్ర తెలిపారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో డిఎస్పీ ఈ విషయాన్ని వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఒక ప్రైవేటు మీడియా సంస్థలో జర్నలిస్టుగా పనిచేస్తున్న ఉర్ల బాలకృష్ణ వర్ధన్ స్వగృహంలో ఉరివేసుకొని బలవన్మరణం చెందిన విషయం తెలిసిందే.తన కుమారుడిని మీడియా సంస్థ నిర్వాహకులు సురేష్, శివ లు వివిధ రకాలుగా వేధింపులకు గురి చేశారని, వారి వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని వర్ధన్ తండ్రి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసముంటున్న ప్రైవేట్ మీడియా ఉద్యోగి బాలకృష్ణ వర్ధన్ ఈ నెల 25న ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది.ఆత్మహత్యకు ముందు తాను పనిచేసిన రచ్చ మీడియా సంస్థలో యాజమాన్య నిర్వహణ బాధ్యతలు చూసే సురేష్, శివ అనే ఇద్దరు వ్యక్తుల వేధింపులే తన మరణానికి కారణమని మృతుడు సెల్ఫీ వీడియోలో పేర్కొన్నట్లు తెలిపారు.మృతుడి తండ్రి లక్ష్మి నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని అన్నారు.ఆర్థికంగా వేధింపు లు, కులం పేరుతో దూషించటం తదితర అభియోగాలతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.దర్యాప్తులో భాగంగా ఆదివారం ఇద్దరు నిందితుల్లో ఒకరైన శివ అనే వ్యక్తిని అరెస్ట్ చేశామని తెలిపారు.నిందితుడు శివ ను సోమవారం ఉదయం సంబంధిత కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.మరొక నిందితుడు సురేష్ గురించి పోలీసులు గాలిస్తున్నారని తెలిపారు.ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి. మీడియా సమావేశంలో పట్టణ ఎస్ఐ.బాదం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## "బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతిష్టను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి సర్కిల్ ప్రధాన కార్యదర్శి జీకే విశ్వనాథ్'




**తాడేపల్లిగూడెం జూలై 26 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::::** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతిష్టతను సర్కిల్ ప్రధాన కార్యదర్శికాపాడేందుకు ,ప్ర జీకే విశ్వనాథ్ తి విషయంలో బాధ్యతగా వ్యవహరించేందుకు బ్యాంకు అధికారులు సిబ్బంది కృషి చేయాలని ాదీ× ఆఫీసర్స్ అసోసియేషన్ అమరావతి సర్కిల్ ప్రధాన కార్యదర్శి జీకే.విశ్వనాథ్ చెప్పారు. ఆదివారం స్థానిక భీమవరం రోడ్డు లో గొర్రెల సూరన్న కళ్యాణ్ మండపంలో నిర్వహించిన ాదీ× అధికారులు అసోసియేషన్ ఆధ్వర్యంలో అమరావతి సర్కిల్, రాజమహేంద్రవరం ఏవో, రీజినల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి జీకే విశ్వనాథ్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కులు సమాన అవకాశాలు ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలు పరిష్కరించేందుకు ాదీ× అధికారులకు ఉద్యోగులకు అసోసియేషన్ తమ వంతు సహకారం అందిస్తుందని ఆయన అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సిబ్బంది కొరత కారణంగా మాన్ పవర్ పెంచుకోవాలని ఉద్దేశంతో పై స్థాయి అధికారులతో అసోసియేషన్ సంప్రదించగా ఒకే సంవత్సరంలో 600 నుండి 700 వరకు కొత్తగా బ్యాంక్ అధికారులు ను నియమించటం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఉద్యోగుల సమస్యలను, సమావేశాల్లో వచ్చే ఫీడ్బ్యాక్ ను హైయర్ లెవెల్ అధికారులకి తెలియ చేయడం ద్వారా సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం కలిగిందని ఆయన అన్నారు. ఎస్బిఐ అభివృద్ధికి కృషి చేసేందుకు అసోసియేషన్ కచ్చితంగా పనిచేసేందుకు సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. ఎస్బిఐ అసోసియేషన్ బ్యాంక్ అధికారులకు సిబ్బందికి పూర్తి సహకారం అందిస్తుందని బ్యాంకు లావాదేవీలు కస్యూమర్ సేవలు అందించడంలో బ్యాంకు ఉద్యోగులు శక్తివంచన లేకుండా కృషిచేసి బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. తణుకు ఎస్బిఐ బ్రాంచ్ అధికారి కే శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్యాంకు పనులు నిర్వహించడంలో అధిక ఒత్తిడి గురవుతున్నామని ఎటువంటి సమస్యలు ఉన్న అసోసియేషన్ తెలియజేస్తే అధికారులకు సిబ్బందికి అండగా ఉంటుందని బ్యాంక్ అధికారులు ఓపికతో పనిచేస్తేనే ప్రస్తుత ఒత్తిడిని అధిగమించి పనిచేయగలమని ఆయన అన్నారు. బ్యాంకు నిబంధనలను పాటిస్తూ సమన్వయంతో అధికారులు పనిచేయాలని సొంతంగా ఊహించిన నిబంధనలకు స్వస్తి చెప్పాలని ఆయన అన్నారు. యూనిటీగా పనిచేస్తేనే ఏదైనా సాధించగలమని కలిసికట్టుగా ముందుకు సాగుదామని బ్యాంకులో వివిధ రకాల సెక్షన్ లో పనులు తెలుసుకుని బ్యాంకును మరింత ముందుకు సాగేందుకు కృషి చేయాలని పణి కొండల రావు అన్నారు. బ్యాంకులో ఎటువంటి అవతవకలు జరగకుండా అరికట్టేందుకు కృషి చేయాలని ఆయన చెప్పారు. బ్యాంకులో ముఖ్యమైన డాక్యుమెంట్స్ విషయంలో నిర్లక్ష్యం లేకుండా చూసుకోవాలని సైబర్ కేసులు ఎక్కువగా పెరిగాయని బ్యాంక్ అధికారులు ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని శ్రీధర్ చెప్పారు. రీజనల్ కాన్ఫరెన్స్కు ప్రతి ఎస్బిఐ ఉద్యోగి తప్పనిసరిగా హాజరుకావాలని రాజశేఖర్ కోరారు. కాన్ఫరెన్స్కు హాజరైన అధికారులు బ్యాంకులో జరిగే ఎటువంటి సమస్యనైనా అసోసియేషన్ కి తెలియజేస్తే పై అధికారుల ద్వారా ఆ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఎస్బిఐ అసోసియేషన్ అంకితభావంతో బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. నూటికి నూరు శాతం కస్టమర్లకు నిజాయితీగా సేవలందించేందుకు కృషి చేయాలని అన్నారు బ్యాంకు రూల్స్ ను పాటిస్తూ విధులు నిర్వహించాలని సొంత వ్యవహారంతో పనులు నిర్వహిస్తే పలు ఇబ్బందులకు గురవవలసి వస్తుందని ఆయన చెప్పారు. బ్యాంక్ శీటటఱఎఋశ్రీ ం కస్టమర్లను గౌరవించాలని వీరంతా వీలైనంత సమయాన్ని అధికారులు కస్టమర్ల మధ్య ఉండి వారి సేవలను పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేసి కస్టమర్కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ జవహర్లాల్, వైస్ ప్రెసిడెంట్ ఎం జె శ్రీనివాస్, టీ సురేష్ కుమార్, మరియు అసోసియేషన్ మెంబర్స్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఫోటో స్థానిక భీమవరం రోడ్డు గొర్రెల సూరన్న కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన ఎస్బిఐ ఉద్యోగుల అసోసియేషన్, రీజినల్ కాన్ఫరెన్స్ సమావేశంలో జీకే విశ్వనాథ్ మాట్లాడుతున్న ఫోటో మరియు మెంబర్స్ పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ప్రజలకు హెచ్చరిక..!!



( నేటి శుభోదయ జులై : 27 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) గిరిప్రదక్షిణకు విచ్చేసే భక్తుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఫుడ్ స్టాల్స్ నిర్వహించే యజమానులు, ఆహార పదార్థాలను స్పాన్సర్ చేసే వారు మరియు పంపిణీ చేసే వారు పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి.భక్తులకు తాజా, నాణ్యమైన, పరిశుభ్రమైన మరియు సురక్షితమైన ఆహార పదార్థాలను మాత్రమే అందించాలి. కలుషితమైన, నిల్వ చేసిన లేదా నాసిరకం ఆహార పదార్థాలను పంపిణీ చేయరాదు. ఒకవేళ ఆహార పదార్థాల కారణంగా భక్తులకు ఫుడ్ పాయిజనింగ్, అనారోగ్యం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఏర్పడినట్లయితే, సంబంధిత ఫుడ్ స్టాల్ నిర్వాహకులు, స్పాన్సర్లు మరియు ఆహారం పంపిణీ చేసిన వారిపైన సంబంధిత చట్టాల ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని పోలీసు శాఖ హెచ్చరిస్తోంది. ప్రజల సహకారంతో గిరిప్రదక్షిణను సురక్షితంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించవలసిందిగా విజ్ఞప్తి.

## నిత్య యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

**--- రాష్ట్రస్థాయి యోగాపోటీలకు ప్రకాశం జిల్లా విద్యార్థుల ఎంపిక--- ఉత్సాహంతో విద్యార్థుల యోగసన ప్రదర్శన--- ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో యోగ విజేతలకు 3 శాతం రిజర్వేషన్**



ఒంగోలు, నేటి శుభోదయ ::: ప్రకాశం జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరవ జిల్లా స్థాయి యోగాసన పోటీలు జూలై 26వ తేదీ ఆదివారం స్థానిక ఆంధ్ర కేసరి విద్యా కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ పోటీలు మూడు విభాగాలలో జరుగుగా మొత్తం 80 మందికి పైగా విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. అద్భుతంగా యోగాసనాలను ప్రదర్శించారు. ప్రకాశం జిల్లా అధ్యక్షులు బోయపాటి రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర యోగానా అసోసియేషన్ ఉపాధ్యక్షులు గంధవళ్ల బాలసుబ్రమణ్యం, ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ఆల్ సెల్స్ కో కన్వీనర్, క్విస్ కళాశాల చైర్మన్ నిడమానూరి కళ్యాణ చక్రవర్తి, పి ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత పోతినేని శ్రీనివాసరావు, స్విమ్స్ వైద్యశాల వైద్యులు డా. అనపర్తి శ్రీనివాసరావు, కోటీస్ షాపింగ్ మాల్ నిర్వాహకులు నల్లమల్లి కోటి సూర్యనారాయణ, ఆయుష్ జిల్లా అధికారి డా. భీమనాథ్ విచ్చేశారు. సభ ప్రారంభమునకు ముందుగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జిల్లా నలుమూలల నుండి ఉత్సాహముగ విచ్చేసిన విద్యార్థులు తమతమ విభాగాలలో యోగాసనాలను ప్రదర్శించారు. సాయంత్రం బహుమతి ప్రదానోత్సవానికి జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ అధికారిణి రాజ రాజేశ్వరి, ఆంధ్రకేసరి కళాశాల చైర్మన్ మండువ నాగేశ్వరరావు విచ్చేశారు. విజేతలకు బహుమతులు అందచేశారు.ఆర్టిస్టిక్ సోలో యోగా పోటీలలో సబ్ జూనియర్ విభాగములో బాలికలు ఎల్ శృతి.జూనియర్ బాలికలు ఏం హరిణి.ట్రెడిషనల్ సబ్ జూనియర్ విభాగములో బాలికలు ఏం శృతి, బాలురు రేవంత్ సాయి, జూనియర్ బాలికలు యమున , బాలురు జి రోహిత్ సీనియర్ విభాగములో సుశాల, ప్రీతి, జి ఆషా జ్యోతి, బాల కోటేశ్వరి, టి. వెంకట ప్రసన్న, బాలురు ఆదిత్య, ఆర్ తేజ, ఎస్ వి రమణయ్య, వి ఈశ్వరయ్య ఆర్టిస్టిక్ పెయిర్ సబ్ జూనియర్ బాలురు పి మహేంద్ర, ఎస్ శామ్యూల్ కుమార్. జూనియర్ బాలికలు ఎం హరిని, ఎల్ యమున. పి సుస్మిత కే శ్రీ వల్లి, సీనియర్ యు సుశీల జూనియర్ బాలురు రోహిత్రిథమిక్ పెయిర్ సబ్ జూనియర్ బాలురు అజయ్ కుమార్ అప్పర్, బాలికలు బి జాహ్నవి కే మధుర, జూనియర్ ఎల్ యమునా ఎం హరిణి.సీనియర్ బాలురు ఏ ఎస్ ఆదిత్య రామ్ జి కార్తీక్.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు యోగాచార్య గంధవళ్ళ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ యోగాసనాలను ఆధ్యాత్మిక భావనతో చేసేవారన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ చొరవతో యోగాసనాలను క్రీడగా ఒలంపిక్స్ పోటీలలో ప్రవేశ పెట్టారన్నారు. ఆయా పోటీలలో పాల్గొనే పోటీదారుల ఎంపిక ఇప్పుడు జిల్లా స్థాయిలో జరుగుతుందన్నారు. జిల్లా పోటీలలో విజేతలైన వారిని రాష్ట్ర పోటీలకు అక్కడ విజయం సాధించిన వారిని జాతీయ స్థాయి, అలాగే ఒలంపిక్స్ కు పంపడం జరుగుతుందని వివరించారు. మరియు యోగాసన పోటీలలో గెలుపొందిన వారికి ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో 3 శాతం రిజర్వేషన్ కల్పించారని తెలిపారు. అతిథులు మాట్లాడుచూ యోగ అనేది ప్రాచీన భారతీయ కళ అని, శారీరక మానసిక సమతుల్యతకు యోగ సాధన దోహదపడతాయని, యోగ ప్రచారము కొరకు యోగా డే ఏర్పాటుచేయడంతో ప్రపంచ దేశాల్లో యోగాని ప్రతినిత్యం సాధన చేస్తున్నారని తెలిపారు. అందరి ఆరోగ్యానికి, ఆనందమయ జీవితానికి యోగాను క్రీడగ గుర్తించి అందరికీ ఉపయుక్తం అయ్యేటట్లు చేస్తున్న యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ కృషిని అభినందించారు. సంస్థ గౌరవ సభ్యులు చలువాది బద్రి నారాయణ, శ్రీరాం (లీలా కృష్ణా) రమేష్, అధ్యక్షులు బోయపాటి రవి, కార్యదర్శి సోమ సుబ్బారావు, ఉపాధ్యక్షులు వి సుధీర్, ఎన్ దేవకుమారి, కే వి శేషారావు, కే హరి కృష్ణ, కోశాధికారి వేమూరి చక్రధర పెరుమాళ్ళు, రాధా రమణ గుప్తా జంధ్యం, చిలకల శివకుమార్, పి శంకర్ నారాయణ, దేసు వెంకయ్య, ధనిశెట్టి రామానాయుడు, షేక్ ఇమాంసా, పి జవహర్, సినిగేపల్లి కిషోర్ తదితరులు కార్యనిర్వహణ చేశారు.




## సోములగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల ఘటన

**: 20 మంది విద్యార్థులు కోలుకుని డిశ్చార్జ్**



చింతూరు, నేటి శుభోదయ ::: సోములగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహార పదార్థాలు తీసుకోవడంతో అస్వస్థతకు గురైన 20 మంది విద్యార్థులకు చింతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో తక్షణమే వైద్య చికిత్స అందించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. పి. సరిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య బృందాలు వెంటనే స్పందించి విద్యార్థులకు అవసరమైన చికిత్స అందించాయని, చికిత్స అనంతరం వారి ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడటంతో ఆదివారం వారందరినీ డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించారు.ప్రస్తుతం విద్యార్థులందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆశ్రమ పాఠశాలలో ముందస్తు జాగ్రత్త చర్యగా వైద్య అధికారులను అందుబాటులో ఉంచి విద్యార్థుల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ ఘటనకు సంబంధించి కొత్తగా ఎలాంటి అస్వస్థత కేసులు నమోదు కాలేదని డా. సరీత స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని ఆమె పేర్కొన్నారు.

## సోములగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడింది ఐ టి డి ఎ ప్రాజెక్టు అధికారి

చింతూరు, నేటి శుభోదయ ::: ప్రాజెక్టు అధికారి, ఐటీడీఏ చింతూరు శ్రీ శుభం నోఖ్వాల్, ఐ.ఏ.ఎస్. వారు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ, వి.ఆర్.పురం మండలంలోని సోములగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తీసుకోవడం వల్ల అస్వస్థతకు గురైన 21 మంది విద్యార్థులకు చింతూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో తక్షణమే వైద్య చికిత్స అందించగా, వారి ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడటంతో ఆదివారం వారందరినీ డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు.శుక్రవారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం తయారు చేసిన పప్పు కూరను సాయంత్రం భోజన సమయంలో కొంతమంది విద్యార్థులకు వడ్డించడంతో, శనివారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో కొందరు విద్యార్థులకు వాంతులు, విరేచనాలు కావడంతో ఫుడ్ పాయిజనింగ్ లక్షణాలు కనిపించాయి.విషయం తెలిసిన వెంటనే ప్రాజెక్టు అధికారి స్థానిక మెడికల్ ఆఫీసర్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించి సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. అనంతరం స్వయంగా సోములగూడెం ఆశ్రమ పాఠశాలను సందర్శించి వైద్య అధికారుల సలహా మేరకు 21 మంది విద్యార్థులను చింతూరు సీహెచ్‌సీకి తరలించి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నారు.అలాగే పాఠశాలలో వైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి, అక్కడ ఉన్న విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా తాగునీటి నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించారు.చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆసుపత్రిలో పరామర్శించిన ప్రాజెక్టు అధికారి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని, అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సూచించారు. అవసరమైన నిపుణులైన వైద్యులను జిల్లా కేంద్రం నుండి చింతూరు ప్రాంతీయ ఆసుపత్రికి రప్పించి చికిత్స అందించేలా చర్యలు చేపట్టారు.అదే రోజు సాయంత్రం తిరిగి సోములగూడెం పాఠశాలను సందర్శించి, డిప్యూటీ డైరెక్టర్ (గిరిజన సంక్షేమం), డిప్యూటీ డీఎంహెచ్ఓ, స్పెషల్ వెల్ఫేర్ అధికారులు, వి.ఆర్.పురం మండల తహసీల్దార్ తదితర అధికారులతో సమీక్ష నిర్వహించారు. పాఠశాలలో ఉన్న మిగిలిన విద్యార్థులందరికీ నిరంతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని రేకపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు.శనివారం రాత్రి సుమారు 11 గంటలకు మళ్లీ చింతూరు సీహెచ్‌సీని సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు. వైద్యులు విద్యార్థులందరూ ప్రమాదం నుంచి బయటపడ్డారని, ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలియజేయడంతో, ఉదయం వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.ఆదివారం ఉదయం మరియు సాయంత్రం మరోసారి ఆసుపత్రిని సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల నివేదిక ప్రకారం విద్యార్థులందరూ పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా ఉండటంతో వారందరినీ డిశ్చార్జ్ చేశారు.డిశ్చార్జ్ అనంతరం ప్రాజెక్టు అధికారి విద్యార్థులతో కలిసి సోములగూడెం ఆశ్రమ పాఠశాలకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులందరూ క్షేమంగా ఉన్నారని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వర్షాకాలంలో ఎల్లప్పుడూ తాజాగా, వేడిగా వండిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాల సిబ్బందికి ఆహార నాణ్యత, పరిశుభ్రత, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఆదేశించారు. అలాగే చింతూరు డివిజన్ పరిధిలోని అన్ని పాఠశాలలో వైద్య శిబిరాలను తరచుగా నిర్వహించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓకు, తాగునీరు, వంటశాలలు, భోజనశాలలు మరియు పాఠశాల ఆవరణలను పరిశుభ్రంగా నిర్వహించాలని డిప్యూటీ డైరెక్టర్ (గిరిజన సంక్షేమం), ఏటిడబ్ల్యూఓలు మరియు సంబంధిత అధికారులకు ప్రాజెక్టు అధికారి ఆదేశాలు జారీ చేశారు.చివరగా ఈ సంఘటన సమయంలో వైద్యశాఖ, రెవెన్యూ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, గిరిజన సంక్షేమ శాఖతో పాటు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వేగంగా స్పందించి విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేసినందుకు ప్రాజెక్టు అధికారి అభినందనలు తెలిపారు.

## ఏపీ టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కుటుంబ వేడుకలు

**చిన్న పారుపూడిలో హంసిని, జస్విక్ ఓణి, ధోతి వేడుకల్లో. చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే రాము**

**-పల్లా, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావుతో ఎమ్మెల్యే రాము ఆత్మీయ భేటీ**



పెదపారుపూడి, జులై 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యుల వేడుకలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. పెదపారుపూడి మండలం చిన్న పారుపూడి గ్రామంలో ఆదివారం జరిగిన పల్ల శ్రీనివాసరావు మేనకోడలు హంసిని, మేనల్లుడు జస్విక్ ల ఓణి, ధోతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్యే రాము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకలకు వచ్చిన ఎమ్మెల్యే రామును రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆలింగనం చేసుకుంటూ ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం చిన్నారులు హంసిని, జస్విక్ లకు ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, గద్దె రామ్మోహన్రావు, గుడివాడ నాయకులు అక్షింతలు వేసి,నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీస్సులు అందించారు. అనంతరం ఎమ్మెల్యే రాము, పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావుతో కలిసి కొద్దిసేపు సరదాగా ముచ్చటించారు.ఈ వేడుకలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టీడీపీ నాయకులు లింగం ప్రసాద్, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్ మోహన్ రావు, యువ నాయకుడు రెడ్డి షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

## బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**

**-శ్రీ గాయత్రి అమ్మవారి ఆషాఢ సారె మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే-బ్రాహ్మణ కళ్యాణ మండపం నిర్మాణానికి అనువైన స్థలం గుర్తించాలని ఎంఆర్ఓకు ఆదేశంత్వరలో కళ్యాణ మండపం నిర్మాణ ప్రక్రియ ప్రారంభిస్తానని హామీ**



గన్నవరం, జులై 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) నియోజకవర్గంలోని బ్రాహ్మణుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం సొసైటీపేటలో శ్రీ గాయత్రి అమ్మవారి దేవస్థానం కమిటీ, గన్నవరం బ్రాహ్మణ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆషాఢ మాస కార్యక్రమం, బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని బ్రాహ్మణుల ఆర్థికాభివృద్ధి కోసం రూ.20.50 లక్షల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. బీమా పథకం ప్రతి కుటుంబానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రూ.600 సభ్యత్వంతో సహజ మరణానికి రూ.50 వేల ఆర్థిక సాయం, ప్రమాద బీమా ప్రయోజనాలు లభిస్తాయని వివరించారు. సభ్యత్వ రుసుము చెల్లించలేని నిరుపేదలకు తానే స్వయంగా ఆ మొత్తం చెల్లిస్తానని హామీ ఇచ్చారు. బ్రాహ్మణ సమాజం కోరిన కళ్యాణ మండపం నిర్మాణానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అనువైన స్థలాన్ని పరిశీలించాలని ఎంఆర్ఓను ఆదేశించినట్లు తెలిపారు. త్వరలోనే ఈ అంశంపై చర్యలు ప్రారంభిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా సమాజానికి అండగా నిలుస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని రుణాలు నియోజకవర్గానికి వచ్చేలా కృషి చేస్తానన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సహకారంతో మరింత లబ్ధి చేకూరేలా ప్రయత్నిస్తానని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే శ్రీ గాయత్రి అమ్మవారికి నిర్వహించిన ఆషాఢ సారె మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి ఫణికుమార్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్), గన్నవరం గ్రామ టిడిపి అధ్యక్షులు జాస్తి శ్రీధర్, గన్నవరం బ్రాహ్మణ పరిషత్, గాయత్రి మందిర పరిషత్ చైర్మన్ కె.వి.ఆర్ కిషోర్, ఆలయ కమిటీ కార్యదర్శి ఎస్.వి.జి కృష్ణ, కమిటీ ట్రెజరర్ ఎస్. రవికుమార్, కూటమి నాయకులు జాస్తి మురళి, మోదుగుమూడి సత్యనారాయణ, మద్దినేని వెంకటేశ్వరరావు, చిమటా రవివర్మ, బుస్సే నాగప్రసాద్, చల్లగుల్ల సందీప్, కొసరాజు సాయిరాం, బుస్సే సరిత, ఆళ్ల దమయంతి, దేవినేని సులోచన, జాస్తి తాతారావు, నసరత్ బేగం, కంచర్ల సూర్యప్రకాష్, కంభంపాటి దత్త సాయిరాం మరియు అమ్మవారి భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

